http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 7 డిసెంబర్ 2024

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad





# వాళ్ల వెన్నులో వణుకుపుట్టాలి



- సీఎం రేవంత్ మాస్ వార్నింగ్
- పైరవీలు లేకుండా పోలీసులకు పదోన్నతులు, బదిలీలు చేస్తున్నాం
- డ్రగ్స్ రవాణాదారులు తెలంగాణ రావాలంటే భయపడాలి
- పిల్లల భవిష్యత్ పట్ల పాఠశాల యాజమాన్యాలు బాధ్యతగా ఉండాలి
- ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ
- పోలీసుల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు కృషి చేస్తాం

హైదరాబాద్

తెలంగాణలో గంజాయి, డ్రగ్స్ అరికడుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. డ్రగ్స్ రవాణాదారులు తెలంగాణ రావాలంటే భయపడాలని హెచ్చరించారు. డ్రగ్స్‌పై కాలేజ్‌లు, స్కూళ్లలో అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లల భవిష్యత్ పట్ల పాఠశాల యాజమాన్యాలు బాధ్యతగా ఉండాలని అన్నారు. డ్రగ్స్, గంజాయి కేసులు త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రాజకీయ ఒత్తిడి, పైరవీలకు తావులేకుండా అధికారులు పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పైరవీలు లేకుండా పోలీసులకు పదోన్నతులు, బదిలీలు చేస్తున్నామని తెలిపారు. పోలీస్, ఫైర్ శాఖల్లో 15 వేలమందికి నియామక పత్రాలు అందజేసినట్లు వివరించారు. సైబర్, డ్రగ్స్ పేరుతో కొత్త నేరాలు పుట్టుకొస్తున్నాయని హెచ్చరించారు. టీజీన్యాబ్‌కు డీజీ స్థాయి అధికారిని నియమించామని - మిగతా3లో



## కేసీఆర్ హయాంలో విద్యా వ్యవస్థ సర్వనాశనం

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధ్వజం
- కాంగ్రెస్ హయాంలోనే విద్యావ్యవస్థ పటిష్టమైంది
- తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశాం
- ఇంటిగ్రేటెడ్ పాఠాశాలలతో అన్నికూలల అభివృద్ధికి పునాదులు పడుతున్నాయి

సూర్యాపేట

కాంగ్రెస్ హయాంలోనే విద్యావ్యవస్థ పటిష్టమైందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇవాళ (శుక్రవారం) చిలుకూరు మండలం సీతారామపురంలో రూ.300 కోట్లతో నిర్మించే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూలుకు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ శంకుస్థాపన చేశారు. అలాగే దామరచర్ల మండలం వీర్లపాలెం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా - మిగతా3లో

## అంబేద్కర్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారు

### దేశంలోని సమస్యల పరిష్కారానికి భారత రాజ్యాంగం ఒక్కటే దిక్కు : ఉప ముఖ్యమంత్రి



హైదరాబాద్

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం అనగారిన వర్గాల కోసమే మాత్రం కాదు.. సకల వర్గాల అభ్యున్నతికి ఆయన శ్రమించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఆయన జెఎన్టీయూ లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ వర్ధంతి సభలో ప్రసంగించారు.

ఆయన కేవలం దళితులు ,గిరిజనలు, అణగారిన వర్గాల కోసమే పని చేశారని చిత్రించడానికి చాలామంది ప్రయత్నం చేస్తున్నారు అది సరైనది కాదు అన్నారు. ఆయన కృషి ద్వారానే అందరికీ సమానంగా ఓటు హక్కు లభించింది అన్నారు. ఓటు హక్కు లేకపోతే ఏ - మిగతా3లో




### సివిల్ సర్వీస్ అభ్యర్థుల నిరసన..

## పోలీసులు లాఠీచార్జ్

- ఈ పరీక్షల్లో మార్పులు చేయవద్దు
- పాతపద్ధతిలోనే నిర్వహించాలని డిమాండ్
- 70వ కంబైన్డ్ ప్రిలిమినరీ పరీక్షను నార్మలైజ్ చేస్తున్నట్లుగా వస్తున్న వార్తలపై ఆందోళన
- గతంలో మాదిరిగానే పరీక్షా విధానాన్ని కొనసాగించాలని డిమాండ్

# సర్కార్‌కు ఊరట

- గ్రూప్-1 పరీక్షల రద్దు కుదరదన్న సుప్రీంకోర్టు
- గ్రూప్-1 రద్దు, మెయిన్స్‌ను వాయిదా వేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్
- పిటిషనర్లు క్వాలిఫై కానందున మెయిన్స్ వాయిదా అవసరం లేదన్న కోర్టు
- పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమన్న ధర్మాసనం



ఢిల్లీ

తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. తెలంగాణ గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు చేయడం కుదరదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు, మెయిన్స్ వాయిదా కోరుతూ దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. 2022లో ఇచ్చిన గ్రూప్-1 నోటిఫికేషన్ ను పక్కన పెట్టి 2024లో కొత్త నోటిఫికేషన్ విడుదల చేయడం చట్ట విరుద్ధమంటూ గతంలో తెలంగాణ హైకోర్టులో కొంతమంది అభ్యర్థులు పిటిషన్ దాఖలు చేశారు. 2024 గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షల్లో కూడా 14 తప్పులున్నాయని, మెయిన్స్ ను వాయిదా వేయాలని కూడా అభ్యర్థులు కోరారు. హైకోర్టులో ప్రిలిమ్స్ రాసిన - మిగతా3లో



## భారత సరిహద్దుల్లో బంగ్లాదేశ్ డ్రోన్స్.. దాడి కోసమేనా..

- బంగ్లాదేశ్‌లో అశాంతి నేపథ్యంలో భారత సాయుధ దళాలు ఇప్పటికే అప్రమత్తం
- బంగ్లాదేశ్ ఆర్మీ మోహరింపుతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత
- బంగ్లాదేశ్ ఆర్మీ పశ్చిమ బెంగాల్ సరిహద్దుల్లో బైరక్టార్ ుటీ-2 కిల్లర్ డ్రోన్‌ను మోహరించడమే

# విగ్రహంపై వివాదం

- అప్పుడు.. ఇప్పుడు అసలు తేడాలివే..
- ప్రస్తుతం ఉన్న విగ్రహం రూపాన్ని మారుస్తూ.. కొత్త విగ్రహాన్ని ఈనెల9వ తేదీన ఆవిష్కరించేందుకు సిద్ధమైన సర్కార్
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని దొరసానిలా రూపొందించారని కాంగ్రెస్ విమర్శ
- కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోంది
- దీనిలో భాగంగా తెలంగాణ తల్లి రూపాన్ని మార్చాలనే ప్రయత్నం చేస్తోందని బీఆర్ఎస్ ఆరోపణ



హైదరాబాద్

తెలంగాణ తల్లి విగ్రహంపై రాజకీయ వివాదం నడుస్తోంది. ప్రస్తుతం ఉన్న విగ్రహం రూపాన్ని మారుస్తూ.. కొత్త విగ్రహాన్ని ఈనెల9వ తేదీన ఆవిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య కొద్దిరోజులుగా మాటల యుద్ధం నడుస్తోంది. తెలంగాణ తల్లి విగ్రహాన్ని దొరసానిలా రూపొందించారని కాంగ్రెస్ విమర్శిస్తుంటే.. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని, దీనిలో భాగంగా తెలంగాణ తల్లి రూపాన్ని మార్చాలనే ప్రయత్నం చేస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఓ సాధారణ మహిళలా తెలంగాణ తల్లిని రూపొందిస్తున్నామని కాంగ్రెస్ చెబుతుండగా.. తెలంగాణ తల్లి రూపం ధనిక మహిళగా - మిగతా3లో



### రేపు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో

## కేసీఆర్ సమావేశం

- ఈ నెల 8న మధ్యాహ్నం 1 గంటలకు సమావేశం
- ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో భేటీ కానున్న కేసీఆర్
- సమావేశం ఉంటుందని వెల్లడించిన కేటీఆర్

హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎల్లుండి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్నారు. ఈ నెల 8వ తేదీన మధ్యాహ్నం 1 గంటలకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో ఆయన సమావేశమవుతారు. ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఈ సమావేశం జరగనుంది. - మిగతా3లో

# భారత సరిహద్దుల్లో బంగ్లాదేశ్ డ్రోన్స్.. దాడి కోసమేనా



భారత్ బంగ్లాదేశ్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు క్రమంగా పెరుగుతున్నాయి. అందుకు బంగ్లాదేశ్ ఆర్మీ పశ్చిమ బెంగాల్ సరిహద్దుల్లో బైరక్టార్ TB-2 కిల్లర్ డ్రోన్‌ను మోహరించడమేనని చెప్పవచ్చు. బంగ్లాదేశ్ ఆర్మీ మోహరింపుతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత పెరిగింది. ఈ ప్రాంతం భారతదేశంలో చాలా సున్నితమైనదిగా పరిగణించబడుతుంది. టర్కియే %బదీ%-2 డ్రోన్ చాలా శక్తివంతమైనది. ఇది దాడి చేయడమే కాకుండా, గూఢచర్యం చేయడంలో కూడా సహాయపడుతుంది. దీంతో ఇరు దేశాల మధ్య పరిస్థితులు వేగంగా మారుతున్నాయి.

**కారణమిదేనా..**

ఈ డ్రోన్‌లను బంగ్లాదేశ్‌లో 67వ సైన్యం నిఘా కార్యకలాపాల కోసం వినియోగిస్తున్నారని చెబుతున్నారు. బంగ్లాదేశ్ రక్షణ అవసరాల కోసం మోహరింపు అని చెప్పినప్పటికీ, ఆధునాతన డ్రోన్‌లను సున్నితమైన ప్రాంతంలో ఉంచడం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో బంగ్లాదేశ్‌లో రాజకీయ అస్థిరతను ఉపయోగించుకుని పలు ఉగ్రవాద గ్రూపులు, స్మగ్లింగ్ నెట్‌వర్క్‌లు భారత్‌లోకి చొరబడుతున్నాయని పలు నివేదికలు చెబుతున్నాయి. హసీనా బహిష్కరణ తరువాత, సరిహద్దు ప్రాంతాలలో భారతదేశ వ్యతిరేక అంశాలు కూడా పెరిగాయి. దీంతోపాటు రాజకీయ అస్థిరత నేపథ్యంలో భారత సరిహద్దుల దగ్గర అధునాతన UAV విస్తరణ, అధిక నిఘా అవసరమని ఓ సీనియర్ ఇంటెలిజెన్స్ అధికారి పేర్కొన్నారు.

**భారత్ అప్రమత్తం..**

బంగ్లాదేశ్‌లో అశాంతి నేపథ్యంలో భారత సాయుధ దళాలు ఇప్పటికే అప్రమత్తం అయ్యాయి. సరిహద్దుల్లో తాజా డ్రోన్ విస్తరణలను అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. దీంతో ఆ ప్రాంతాలలో కౌంటర్ డ్రోన్ కార్యకలాపాలను కూడా తీవ్రతరం చేశారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్‌లో పరిస్థితిని తెలుసుకునేందుకు భారతదేశం గూఢచార భాగస్వామ్య యంత్రాంగాలను కూడా ఉపయోగిస్తోంది. అయితే ఇలాంటి దుందుడుకు చర్యలపై తాము అప్రమత్తం అయ్యామని భారత అధికారులు చెబుతున్నారు.


**ఈ దేశాల్లో కూడా**

రక్షణ వ్యవహారాల వెబ్‌సైట్ %ఙ=ఔ% భారత సరిహద్దు సమీపంలో %బదీ%2 డ్రోన్‌ని మోహరించడం గురించి సమాచారాన్ని ఇచ్చింది. సోషల్ మీడియాలో ఇలాంటి అనేక పోస్ట్‌లు వెలుగులోకి వచ్చాయి. అందులో భారత సరిహద్దు సమీపంలో %బదీ% 2 మోహరించబడిందని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ %ష్టతీనిఅఎవ% నుంచి 12 %బదీ%-2 డ్రోన్‌లను కొనుగోలు చేసింది. వాటిలో ఇప్పటికే 6 అందుకుంది. ఈ డ్రోన్‌లను ఇప్పుడు బంగ్లాదేశ్ వైమానిక దళం ఎగురవేస్తోంది. వీటిని సరిహద్దులో గూఢాచర్యం, నిఘా కోసం ఉపయోగిస్తున్నారు. బంగ్లాదేశ్‌తో పాటు ఈ కిల్లర్ డ్రోన్‌ను భారతదేశం, మరో రెండు పొరుగు దేశాలైన పాకిస్తాన్, మాల్దీవులు కూడా కొనుగోలు చేశాయి.

**ప్రతిదీ నాశనం**

పాకిస్తాన్ ఇటీవల తన స్వదేశీ బురాక్ ఎయిర్‌ను ఉపరితల క్షిపణిని బైరక్టార్ %బదీ%2 డ్రోన్‌కు అమర్చింది. ఈ డ్రోన్‌ను ప్రపంచంలోని 33 కంటే ఎక్కువ దేశాలు ఉపయోగిస్తున్నాయి. ఈ డ్రోన్ ఉక్రెయిన్ నుంచి అర్మేనియా, అజర్‌బైజాన్ వరకు జరిగిన యుద్ధాలలో తన బలాన్ని నిరూపించుకుంది. ఆ తరువాత బంగ్లాదేశ్ సైన్యం కూడా ఈ %బదీ%2 డ్రోన్ కోసం టర్కీతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంపై సంతకం చేసినప్పుడు, ప్రస్తుతం భారతదేశంలో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ షేక్ హసీనా ప్రధానిగా ఉన్నారు.

## సివిల్ సర్వీస్ అభ్యర్థుల నిరసన.. పోలీసులు లాఠీచార్జ్



**పాట్నా:** సివిల్ సర్వీస్ అభ్యర్థులు నిరసన చేపట్టారు. కంబైన్డ్ ప్రిలిమినరీ పరీక్ష సాధారణీకరణను వ్యతిరేకించారు. ఈ పరీక్షలో మార్పులు చేయవద్దని, పాతపద్ధతిలోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు లాఠీచార్జ్ చేశారు. బీహార్ రాజధాని పాట్నాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం సివిల్ సర్వీస్ అభ్యర్థులు నిరసనకు దిగారు. బెయిలీ రోడ్‌లోని బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బీపీఎస్సీ) ఎదుట ఆందోళన చేపట్టారు. 70వ కంబైన్డ్ ప్రిలిమినరీ పరీక్షను నార్మలైజ్ చేస్తున్నట్లుగా వస్తున్న వార్తలపై ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగానే పరీక్షా విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు లాఠీచార్జ్ చేశారు. నిరసనకు దిగిన సివిల్ సర్వీస్ ఔత్సాహిక అభ్యర్థులను చెదరగొట్టారు. మరోవైపు బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బీపీఎస్సీ) దీనిపై స్పందించింది. నార్మలైజేషన్ కోసం కమిషన్ ఎలాంటి ప్రణాళిక ప్రకటించలేదని కార్యదర్శి స్పష్టం చేశారు. దీని గురించి వస్తున్న పుకార్లను కొట్టిపారేశారు. అభ్యర్థులు ఆందోళన వీడి ప్రిపరేషన్‌పై దృష్టిసారించాలని సూచించారు.

## యూపీలో ఒకే రోజు రెండు ఘోర ప్రమాదాలు..



ఉత్తరప్రదేశ్‌లో ఇవాళ ఒకేరోజు రెండు ఘోర రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఈ రెండు ప్రమాదాల్లో 12 మంది దుర్మరణం పాలయ్యారు. ఇవాళ మధ్యాహ్నం అగ్రా-లక్నో ఎక్స్‌ప్రెస్ వేపై ప్రయాణికులతో వెళ్తున్న ఓ డబుల్ డెక్కర్ బస్సు అదపుతప్పి ట్యాంకర్‌ను ఢీకొట్టింది. యూపీలోని కన్నౌజ్ జిల్లాలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. మరో 40 మంది తీవ్రంగా గాయపడ్డారు.

ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రులకు తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ఇవాళ తెల్లవారుజామున కూడా యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఝాన్సీ-మీర్జాపూర్ హైవేపై వేగంగా వెళ్తున్న కారు అదపుతప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కూడా ఆరుగురు మరణించారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఒకేరోజు కేవలం ఐదు గంటల వ్యవధిలో యూపీలో రెండు ఘోర ప్రమాదాలు జరగడం గమనార్హం.

## ఇండియన్ నేవీలోకి ఐఎన్ఎస్ తుషిల్ యుద్ధనౌక..

# రష్యాలో జల ప్రవేశం



**కాలినిన్‌గ్రాడ్:** భారతీయ నౌకాదళంలోకి కొత్త యుద్ధ నౌక వస్తోంది. ఐఎన్ఎస్ తుషిల్ డిసెంబర్ 9న నేవీలో కలవనున్నది. రష్యాలోని కాలినిన్‌గ్రాడ్‌లో ఆ నౌకను జలప్రవేశం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటున్నారు. క్రివాక్-3 క్లాస్ ఫ్రిగేట్‌కు చెందిన అప్‌గ్రేడ్ వర్షన్ ఐఎన్ఎస్ తుషిల్ . 1135.6 ప్రాజెక్టులో భాగంగా ఈ యుద్ధనౌకలను తయారు చేస్తున్నారు. ఇప్పటికే ఇలాంటి ఆరు నౌకలు సర్వీసులో ఉన్నాయి. మూడు తల్వార్ క్లాసు, మరో మూడు టెగ్ క్లాసు షిప్‌లు ఉన్నాయి. తల్వార్ క్లాసు నౌకలను సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని బాల్టిస్కీ షిప్‌యార్డులో, మిగితా మూడు కాలినిన్‌గ్రాడ్‌లోని యాంటర్ షిప్‌యార్డులో తయారు చేశారు. అయితే ఇదే సిరీస్‌కు చెందిన ఏడవ యుద్ధ నౌక ఐఎన్ఎస్ తులసి. ఈ యుద్ధ నౌక తయారీ కోసం 2016లో రోసోబోరన్ ఎక్స్‌పోర్ట్, ఇండియన్ నేవీ, భారత ప్రభుత్వం మధ్య ఒప్పందం జరిగింది. ఐఎన్ఎస్ తుషిల్ 125 మీటర్ల పొడువు.. 3900 టన్నుల బరువు ఉంది. రష్యా, ఇండియన్ టెక్నాలజీతో దీన్ని తయారు చేశారు. కొత్త డిజైన్‌తో ఆ నౌకకు స్టీల్త్ ఫీచర్లను ఇచ్చారు. భారత నేవీ స్పెషలిస్టులు, సెవిరినోయి డిజైన్ బ్యూరో నిపుణులు దీన్ని డిజైన్ చేశారు. 33 శాతం మేడిన్ ఇండియా పరికరాలను వాడారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, కేల్ట్రన్, నోవా ఇంటిగ్రేటెడ్ సిస్టమ్స్ టాటా, ఎల్‌కోమ్ మెరైన్, జాన్సన్ కంట్రోల్ ఇండియా సంస్థలు పరికరాలను తయారు చేశాయి.


## తొలి సమావేశంలోనే షిండే అందుకు



## అంగీకరించారు : దేవేంద్ర ఫడ్నవీస్

మహారాష్ట్రలో గత కొన్ని రోజులుగా నెలకొన్న రాజకీయ ఉత్కంఠకు తెరపడింది. ఆ రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం సాయంత్రం ముంబైలోని ఆజాద్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో సీఎంతోపాటు డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే అజిత్ పవార్‌లు కూడా ప్రమాణం చేశారు. ఇక సీఎంగా ప్రమాణం చేసిన తర్వాత ఫడ్నవీస్ తొలిసారి ఓ జాతీయ మీడియా ఛానెల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మాట్లాడారు. ముఖ్యంగా ఏక్‌నాథ్ షిండే గురించి ప్రస్తావించారు. ఎన్నికల ఫలితాల్లో మహాయుతి కూటమి విజయం అనంతరం జరిగిన తొలి సమావేశంలోనే బీజేపీ నేత సీఎంగా ఉండేందుకు ఏక్‌నాథ్ షిండే అంగీకరించారని స్పష్టం చేశారు. అయితే, షిండే ప్రభుత్వంలో భాగం కాకూడదని, మహాయుతి కూటమి ప్రభుత్వం సజావుగా సాగేందుకు నాయకత్వం వహిస్తే చాలని శివసేనలోని ఓ వర్గం భావించినట్లు చెప్పారు. అదే సమయంలో షిండేనే సీఎంగా ఉండాలని మరో వర్గం కోరుకున్నట్లు తెలిపారు. షిండేజీతో తనకు వ్యక్తిగతంగా మంచి అనుబంధం ఉందని ఫడ్నవీస్ తెలిపారు. ప్రమాణ స్వీకారానికి రెండు రోజుల ముందే ఆయనతో భేటీ అయినట్లు చెప్పారు. అప్పుడు సీఎం, డిప్యూటీ సీఎం అంశాలపై చర్చించినట్లు వివరించారు. ఆ భేటీలోనే ఉపముఖ్యమంత్రిగా ఉండేందుకు షిండే అంగీకరించారని ఫడ్నవీస్ వెల్లడించారు. ఇటీవలే జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయం సాధించింది. కూటమిలోని బీజేపీకి 132 సీట్లతో అధిపెద్ద పార్టీగా అవతరించింది. షిండే శివసేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. ఈ క్రమంలో సీఎం ఎవరన్నదానిపై కూటమి నేతలు తీవ్రంగా చర్చలు జరిపారు. ఫడ్నవీస్‌నే సీఎంగా చేయాలని బీజేపీ అధిష్ఠానం నిర్ణయించింది. అయితే, ఇన్నిరోజులూ సీఎంగా చేసిన షిండే ఇప్పుడు డిప్యూటీ సీఎం పదవిని అంగీకరించలేదని వార్తలు వచ్చాయి. దీంతో కూటమిలో విభేధాలు మొదలయ్యాయంటూ విపక్షాలు తీవ్రస్థాయిలో విమర్శలు చేశాయి. వాటన్నింటికీ

## రాజ్యసభకు వెళ్లిన ప్రతిసారి ఒకే ఒక్క 500 నోటు పట్టుకెళ్తా: అభిషేక్ సింఘ్వీ



**న్యూఢిల్లీ:** రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ సింఘ్వీ సీటు వద్ద .. గురువారం తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో భారీగా నదును గుర్తించారు. ఈ అంశంపై ఇవాళ సభలో దుమారం రేగింది. అయితే ఆ ఘటన పట్ల తెలంగాణ నుంచి ఎంపీగా ఎన్నికైన సింఘ్వీ ఓ వీడియో ద్వారా ప్రకటన చేశారు. రాజ్యసభకు వెళ్తున్న సమయంలో.. ఒకే ఒక్క రూ.500 నోటు పట్టుకెళ్లుతానని సింఘ్వీ తెలిపారు. తన సీటు వద్ద నోట్ల కట్టలు ఉన్న విషయాన్ని మొదటిసారి విన్నట్లు చెప్పారు. గురువారం రోజున మధ్యాహ్నం 12.57 నిమిషాలకు సభలోకి వెళ్లానని, ఆ తర్వాత సరిగ్గా ఒంటి గంటకు సభ నుంచి బయటకు వచ్చినట్లు తెలిపారు. ఆ తర్వాత క్యాంటీన్‌లో అయోధ్య రామిరెడ్డితో కలిసి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు కూర్చున్నట్లు చెప్పారు. సభలో 3 నిమిషాలు, క్యాంటిన్‌లో 30 నిమిషాలు మాత్రమే ఉన్నానని, దీనిపై కూడా రాజకీయం చేస్తున్నట్లు తెలిపారు. రాజ్యసభలో 222 సీటు నెంబర్‌ను అభిషేక్ మను సింఘ్వీకి కేటాయించారు. అయితే ఆ సీటు వద్ద నగదు లభించిన అంశంపై విచారణ చేపట్టనున్నట్లు చైర్మెన్ ధనకర్ తెలిపారు.

# రైతుల ఆందోళన



రైతులపట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరును నిరసిస్తూ హర్యానాలో రైతులు ఆందోళనకు దిగారు. భారీ సంఖ్యలో రైతులు శంభు బార్డర్‌కు చేరుకుని ర్యాలీగా ఢిల్లీకి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ సరిహద్దుల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. రైతుల ఆందోళనకు సంబంధించి ఎవరైనా పుకార్లు పుట్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ముందు జాగ్రత్త చర్యగా అంబాలా జిల్లాలోని 10 గ్రామాల్లో ఇంటర్నెట్ సేవలను నిలిపేశారు. అయితే బ్యాంకింగ్, మొబైల్ రీచార్జ్ సేవలకు ఎలాంటి అంతరాయం ఉండదని పేర్కొన్నారు. ఈ మేరకు హర్యానా ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ప్రభుత్వ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. ఆ మేరకు టెలికామ్ ప్రొవైడర్లకు కూడా తగిన సూచనలు చేసింది.

కాగా వ్యవసాయ సంస్కరణల ద్వారా తమకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని, పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ అంబాలా రైతులు ఆందోళన చేస్తున్నారు. ఆందోళనలో భాగంగా వారు చలో ఢిల్లీకి పిలుపునిచ్చారు. అయితే రైతులు ఢిల్లీలోకి ప్రవేశించకుండా పోలీసులు పెద్ద ఎత్తున భారీకేడ్లను ఏర్పాటు చేశారు.

**టియర్ గ్యాస్ ప్రయోగించిన పోలీసులు..**

పలు సమస్యల పరిష్కారం కోసం డిమాండ్ చేస్తూ పంజాబ్-హర్యానా నడుమగల శంభూ సరిహద్దుల్లో రైతులు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు శంభూ సరిహద్దులకు చేరుకుని.. ఢిల్లీలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు.. టియర్ గ్యాస్ ప్రయోగించారు. దాంతో ఆందోళనకారులు పరుగులు తీశారు. పలువురు సొమ్మసిల్లి కిందపడిపోయారు. పోలీసులు, రైతుల ఉరుకులు, పరుగులతో ఆ ప్రాంతమంతా గందరగోళంగా మారింది. కాగా వ్యవసాయ సంస్కరణల ద్వారా తమకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని, పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ రైతులు ఆందోళనకు దిగారు. ఇవాళ చలో ఢిల్లీకి పిలుపునిచ్చారు.

# తెలంగాణ తల్లి విగ్రహ నమూనా విడుదల

తెలంగాణ తల్లి విగ్రహ రూపంపై ఉత్కంఠ వీడింది. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ నమూనాను శుక్రవారం విడుదల చేసింది. డిసెంబర్ 9వ తేదీన సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. ఈ నేపథ్యంలో విగ్రహ నమూనాను నేడు విడుదల చేశారు. సాధారణ మహిళను పోలినట్లుగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారు. ఇరవై అడుగుల ఎత్తులో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సెక్రటేరియట్ వద్ద ఏర్పాటు చేయనున్నారు. కాళ్లకు పట్టీలు, మెట్టెలు, పసుపు పచ్చ అంచుతో ఆకుపచ్చ చీర, మెడలో కంటి, చేతిలో మొక్కజొన్న, వరి, జొన్న, సజ్జ కంకులు ఉన్నాయి.

**తెలంగాణ తల్లి నూతన రూపం..**

'తెలంగాణ తల్లి తెలంగాణ ప్రజల అస్థిత్వం. తెలంగాణ తల్లి, తెలంగాణ ప్రజల మాతృమూర్తి. తెలంగాణ చరిత్ర, అరుదైన పోరాటాల చరిత్ర. దశాబ్దాల పోరు తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలలో వేలాది అమరుల త్యాగాలతో, సోనియా గాంధీ ఆశీర్వచనాలతో సాధించింది తెలంగాణ రాష్ట్రం. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవాన విద్యార్థులు, ఉద్యోగులు,



రైతులు, కార్మికులు సకల బహుజనులు సాదించిన విజయం.. నూతన తెలంగాణ తల్లి రూపకల్పన తెలంగాణ సాంప్రదాయాన్ని, బహుజనుల ఉద్యమ బాగస్వామ్యాన్ని, పోరాట స్ఫూరిని వ్యక్తపరుస్తుంది. పూర్వ తెలంగాణ తల్లి రాచరికపు హావభావాలు, వాస్తన ప్రజానికం సంస్కృతికి భిన్నంగా, ధనిక స్త్రీగా చిత్రీకరించడం జరిగింది. ఈ కారణంగా చాలామంది ప్రజల మన్ననలు పొందలేక పోయిందనడంలో అతిశయోక్తి లేదు. ఒక దేవతామూర్తికి, మాతృమూర్తికి ఎంత వ్యత్యాసం ఉంది. సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక తెలంగాణ తల్లి. బోనాలు, బతుకమ్మ, సమక్క సారాలమ్మ, సదర్ పండుగలతో, విశిష్ట శిల్ప సంపదలతో, చేతివృత్తులు, చేనేత ప్రతిభలత విరజిమ్ము తన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. నూతన తెలంగాణ తల్లి సాంప్రదాయపు స్త్రీమూర్తిగా, సబ్బండ వర్గాల ప్రజల ఆకాంక్షల స్ఫూర్తిగా, భరతమాత ముద్దు బిడ్డగా తెలంగాణ భావితరాల విశ్వాస స్ఫూర్తిగా, అందరిని ఆకుట్టుకుంటుంది అనడంలో అతిశయోక్తి లేదు. మొదటి తెలంగాణ తల్లి విగ్రహ పూపకల్పన చేసింది కూడా ప్రొఫెసర్ గంగాధర్. నాటి ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకే నాటి తెలంగాణ తల్లి రూపకల్పన జరిగిందని ఆయన అన్నారు. ప్రొ. గంగాధర్ రూపొందించిన నూతన తెలంగాణ తల్లి విగ్రహాన్ని, కాంస్య విగ్రహంగా చేసింది ఎం.వి.రమణారెడ్డి. రమణారెడ్డి ప్రముఖ శిల్పి. 1966లో జన్మించిన ఎంవీ రమణారెడ్డి ఎన్నో దేశాలను తిరిగి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ తన కళద్వారా అందరి మన్ననలు పొందారు. తెలంగాణ అమరజ్యోతి, సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న శ్రీ రాజీవ్ గాంధి గారి విగ్రహం రమణారెడ్డి రూపొందించిన శిల్పాలు.

# సర్కార్ ఊరట



-మొదటిపేజీ తరువాయి

అభ్యర్థులకు చుక్కెదురవడంతో పిటిషన్ కొట్టివేశారు. హైకోర్టు తీర్పును సుప్రీంలో ప్రిలిమ్స్ రాసిన అభ్యర్థులు సవాలు చేశారు. జస్టిస్ పి ఎస్ నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. కోర్టును ఆశ్రయించిన అభ్యర్థులు ఎవరూ ప్రిలిమ్స్ పరీక్షలు పాస్ కానందున మెయిన్స్ వాయిదా వేయాల్సిన అవసరం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమని, దీనివల్ల రిక్రూట్ మెంట్ ప్రక్రియ తీవ్ర జాప్యమవుతుందని కూడా ధర్మాసనం అభిప్రాయపడింది. అభ్యర్థుల అభ్యంతరాలను పక్కన పెట్టి మెయిన్స్ పరీక్షల నిర్వహణకు సుప్రీం ధర్మాసనం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**పేపర్ లీక్**

కాగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2022లో 503 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ పోస్టుల కోసం రెండుసార్లు పరీక్షలు నిర్వహించగా.. ఒకసారి పేపర్ లీక్ అవడం కారణంగా, మరొకసారి నిర్వహణ లోపం కారణంగా రద్దు అయ్యాయి. రెండోసారి నిర్వహించిన పరీక్ష ఫలితాలను వెల్లడించేలా అనుమతివ్వాలని సుప్రీంకోర్టును గత ప్రభుత్వం కోరింది. అయితే, ప్రస్తుతం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను విత్ డ్రా చేసుకోగా.. సుప్రీం కోర్టు అనుమతిచ్చింది. దాంతో టీఎస్పీఎస్సీ 503 పోస్టులకు మరో 60 పోస్టులను కలిపి కొత్తగా 563 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చింది.

**వయో పరిమితి పెంపు..**

గ్రూప్ -1 నోటిఫికేషన్ విషయంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది టీఎస్పీఎస్సీ. వరుసగా రెండుసార్లు పరీక్ష రద్దు కావడం, రెండేళ్లు ముగియడంతో.. వయో పరిమితిని 44 ఏళ్ల నుంచి 46 ఏళ్లకు పెంచింది. దీంతో 46 ఏళ్ల వరకు అభ్యర్థులు ఈ గ్రూప్ 1 పోస్టులకు దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించింది. రాష్ట్రంలో గ్రూప్-1 ఉద్యోగాలను భర్తీ చేసే క్రమంలో ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో జారీ చేసిన జీవో 29 పెద్ద వివాదాన్నే రేపింది. ఈ జీవో వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, దీనిని రద్దు చేయాలని అభ్యర్థులు చేసిన విషయం తెలిసిందే. ఇందులో 354 పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ సహా ఇతర రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులకు కేటాయించారు. ఇవి పోగా మిగిలిన 209 పోస్టులకుగాను 1:50 నిష్పత్తిలో ప్రిలిమినరీ పరీక్షలో టాప్ 10,450 ర్యాంకులు సాధించిన వారందరినీ మెయిన్స్‌కు ఎంపిక చేస్తారు. వీరిలో టాప్ మార్కులు సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు కూడా ఉంటారు. ఇక 354 పోస్టులకు 1:50 నిష్పత్తి చొప్పున 17,700 మంది రిజర్వ్‌డ్ కేటగిరీల అభ్యర్థులను మెయిన్స్‌కు ఎంపిక చేయాల్సి ఉంటుంది. కానీ జీవో నెంబర్ 29 కింద మొత్తం 563 పోస్టులకూ రిజర్వేషన్ కేటగిరీతో నిమిత్తం లేకుండా 1:50 నిష్పత్తి ప్రకారం మొత్తం టాప్ 28,150 ర్యాంకులు సాధించిన వారందరినీ గుంపగుత్తగా మెయిన్స్‌కు ఎంపిక చేశారని అభ్యర్థులు చెబుతున్నారు.

**రిజర్వేషన్ కేటగిరిలో..**

అయితే ఈ విధానంలో ఒకవేళ ఏదైనా రిజర్వ్‌డ్ కేటగిరీకి అభ్యర్థులు తక్కువ పడితే 28,150 తర్వాతి వారిని తీసుకుంటున్నారని, ఓపెన్ కేటగిరీ కింద అర్హత సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులను రిజర్వేషన్ కేటగిరిలో కలుపుతున్నారని ఆరోపిస్తున్నారు. ఇది రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు పూర్తి విరుద్ధమని పేర్కొంటున్నారు. అందువల్ల జీవో 29ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. జీవో 55కు అనుగుణంగా మొత్తం 563 పోస్టులకు ఎంపిక చేపడితే 28,150 మందికి మాత్రమే మెయిన్స్‌కు అవకాశం లభిస్తుందని చెబుతున్నారు. కానీ.. జీవో 29వల్ల అదనంగా మరో 3,233 మందిని మెయిన్స్‌కు ఎంపిక చేశారని, దీంతో మొత్తం అభ్యర్థులు 31,383 మంది అయ్యారని వివరిస్తున్నారు. జీవో 55 ప్రకారమే మెయిన్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.

**జీవోలు ఏం చెబుతున్నాయి?**

జీవో 29లో రిజర్వేషన్‌ల ప్రకారం కాకుండా.. నేరుగా మల్టీజోన్ పోస్టుల సంఖ్యకు 50 రెట్ల మంది అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అప్పుడు రిజర్వుడు కేటగిరీల్లో అభ్యర్థుల సంఖ్య 1:50 నిష్పత్తి కంటే తక్కువగా ఉంటే, ఆ తర్వాత మెరిట్ వారిని కూడా అదనంగా తీసుకుంటారు. తెలంగాణ స్టేట్ సబార్డినేట్ సర్వీస్ నిబంధనల్లోని రూల్ 22, 22ఏ ఆధారంగా వీరిని ఎంపిక చేస్తారు. ఇందుకోసం జీవో 55లోని అంశం 'బి'లో మార్పులు చేసి జీవో 29ని ప్రభుత్వం జారీ చేసింది. జీవో 55 ప్రకారమైతే.. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు అభ్యర్థుల ఎంపికను మల్టీజోన్ వారీగా ఉన్న పోస్టులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అనుసరిస్తూ కమ్యూనిటీ, జెండర్, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగులు, స్పోర్ట్స్ తదితర కేటగిరీల్లో 1:50 నిష్పత్తిలో గుర్తిస్తారు. దీని ప్రకారం గతంలో 503 పోస్టులకు 1:50 నిష్పత్తిలో మెయిన్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉండేది.

## వాళ్ల వెన్నులో వణుకుపుట్టాలి..



-మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఇవాళ(శుక్రవారం) హైదరాబాద్ లో ఎస్టీఆర్ ఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 2 వేలమంది సిబ్బందితో తెలంగాణ ఎస్టీఆర్ ఫ్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అధునాతన పరికరాలు, కొత్త ఫైరింజన్లు కొనుగోలు చేశామని అన్నారు. ఎస్టీఆర్ ఫ్ వాహనాలు, బోట్లను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు చూడాలని సూచించారు.

ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ట్రాన్స్‌జెండర్ల సమస్యను మానవీయ కోణంలో చూడాలన్నారు. ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమిస్తున్నామని చెప్పారు. ట్రాన్స్‌జెండర్లకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 14 వేలమంది హెూంగార్డులు ఉన్నారని గుర్తుచేశారు. హెూంగార్డులకు రోజుకు రూ.1000 వేతనం ఇస్తామని మాటిచ్చారు. హెూంగార్డుల వీక్లీ పరేడ్ అలవెన్స్ రూ.200 చేస్తామన్నారు. మరణించిన హెూంగార్డుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందజేస్తామని అన్నారు. హెూంగార్డులకు మెరుగైన వైద్య సాయం అందజేస్తామన్నారు. పోలీసుల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. యంగ్ఇండియా పోలీస్ స్కూలుకు 50 ఎకరాలు ఇస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# సంబరాలు ఓ వైపు... ఆందోళనలు మరో వైపు






**కరీంనగర :** పొలిటికల్ ఫైట్ ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఓ వైపు ప్రజా విజయోత్సవాలతో సంబురాల జోష్‌లో కాంగ్రెస్ ఉంటే..ప్రజా సమస్యల మీద పోరు కొనసాగుతూనే ఉంటుందంటోంది బీఆర్ఎస్. సీఎ రేవంత్‌రెడ్డి ఓవైపు అరెస్టులు అంటూ రెచ్చగొడుతూనే ఇంకోవైపు ప్రవచనాలు చెప్తున్నారంటూ ఫైర్ అవుతోంది గులాబీదళం. ఉప్పు, నిప్పు అన్నట్లుగా కొనసాగుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ రాజకీయం..సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్‌తో మరింత రంజుగా మారుతోంది. ప్రజా విజయోత్సవాల్లో పాల్గొనాలంటూ కేసీఆర్‌తో పాటు బీఆర్ఎస్ నేతలకు ఆహ్వానిస్తున్నారు సీఎం రేవంత్. సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రావాలని కూడా ఇన్వైట్ చేస్తామంటున్నారు. ఇక్కడే రేవంత్ రూట్ మార్చినట్లు కనిపిస్తోంది. బీఆర్ఎస్‌ను బ్లేమ్ చేసే ప్రయత్నం స్టార్ట్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ప్రతిపక్ష నాయకుడుగా కేసీఆర్ అసెంబ్లీకి రారు.. ప్రజలు ఎలా అర్థం చేసుకోవాలని ప్రశ్నిస్తున్నారు రేవంత్. సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామంటున్నారు. పెద్దరికాన్ని నిలబెట్టుకోండి.. ప్రతిదీ అడ్డుకోవడం సరికాదంటూ రిక్వెస్ట్ చేస్తున్నారు.ఏకంగా తమిళనాడు మాదిరి.. మంచి సంప్రదాయాన్ని నెలకొల్పుదామంటూ పిలుపునిస్తున్నారు సీఎం రేవంత్. ఇదే సమయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేయడం..ఆయనను కలిసేందుకు వెళ్లిన హరీశ్‌రావును కూడా అదుపులోకి తీసుకోవడం కొత్త చర్చకు దారి తీస్తోంది. సీఎం తీరు మీద బీఆర్ఎస్ ఫైర్ అవుతోంది. గురుకుల హాస్టళ్లలో పిల్లలకు సరిగ్గా తిండి పెట్టకుండా..రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా..ఏం నిర్ణయం తీసుకున్నా ప్రజల కోణంలో ఆలోచించుకుండా బ్లేమ్ గేమ్ పాలిటిక్స్ ఏంటో అర్థం కావడం లేదంటోంది అపోజిషన్. సీఎం తప్పులన్ని తనదిక్కు పెట్టుకుని తమను కార్నర్ చేస్తున్నారంటూ ఫైర్ అవుతోంది. ఎన్ని కేసులు పెట్టినా..అక్రమ అరెస్టులు చేసినా తమ పోరాటం కంటిన్యూ అవుతూనే ఉంటుందంటోంది బీఆర్ఎస్.మాట్లాడితే కేసీఆర్ సభకు రావాలంటున్న రేవంత్..నిన్న మొన్నటి వరకు పబ్లిక్ మీటింగ్‌లలో మాట్లాడిన తీరును గుర్తుకు తెచ్చుకోవాలం టోంది బీఆర్ఎస్. బాధ్యతాయుతమైన సీఎం స్థాయిలో ఉండి అడ్డగోలుగా మాట్లాడటమే కాకుండా ఇప్పుడు ఏం తెల్వనట్లుగా అపోజిషన్ రోల్ పోషించాలి..సూచనలు ఇవ్వాలని నీతులు చెప్తున్నారని మండిపడుతోంది గులాబీ దళం. రేవంత్ ఇప్పటికీ ప్రతిపక్ష నాయకుడిగానే మాట్లాడుతున్నారని..అసలు సీఎం హోదాకు తగ్గట్లుగానే వ్యవహరించడం లేదంటోంది. బహిరంగ సభల్లో రేవంత్ ఏం మాట్లాడుతున్నారో ప్రజలు గమనిస్తున్నారని.. అందుకే ఇప్పుడు కొంత రాగం అందుకున్నారని విమర్శిస్తోంది బీఆర్ఎస్.ప్రతిపక్ష పాత్ర పోషించాలని రేవంత్ సూచించడం విడ్డూరంగా ఉందంటోంది బీఆర్ఎస్. మూసీ నుంచి లగచర్ల వరకు..విద్యార్థుల ఫుడ్ పాయిజన్ ఘటనల నుంచి రైతు సమస్యల వరకు తాము ప్రజల తరఫున పోరాడుతూ ప్రతిపక్షంగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నామంటోంది గులాబీ పార్టీ. ఏ విషయంలో మీరు సలహాలు కోరితే ఇవ్వలేదో చెప్పాలని ప్రశ్నిస్తోంది. ప్రభుత్వంగా అడ్డగోలు నిర్ణయాలు తీసుకుంటే ప్రజలు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారని..దానికి తమను బద్నాం చేయడం ఎందుకంటోంది బీఆర్ఎస్. సమస్య ఎక్కడ ఉంటే తాము అక్కడ ఉంటున్నామని.. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే రేవంత్..వాయిస్ మార్చేశారని మండిపడుతోంది బీఆర్ఎస్.డిసెంబర్ 9వరకు ప్రజా విజయోత్సవాలు జరగనున్నాయి. అదే రోజు సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంది. వీటికి బీఆర్ఎస్ నేతలను ఇన్వైట్ చేస్తామంటున్నారు రేవంత్. మరి కేసీఆర్‌తో సహా గులాబీ నేతలు..ప్రజా విజయోత్సవాలకు వెళ్తారా..లేక ఇలాగే పోరుబాటను కంటిన్యూ చేస్తారా అన్నది చూడాలి.

## విగ్రహంపై వివాదం



-మొదటిపేజీ తరువాయి

ఉంటే వచ్చే నష్టం ఏమిటని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోంది. మరో మూడు రోజుల్లో కొత్త తెలంగాణ తల్లి రూపాన్ని ఆవిష్కరించనున్న నేపథ్యంలో కొత్త విగ్రహానికి సంబంధించిన రూపం బయటకు వచ్చింది. ఓ సాధారణ మహిళను తలపించేలా విగ్రహం ఉండగా.. గత విగ్రహానికి ప్రస్తుత విగ్రహానికి పోలికల్లో ఎన్నో తేడాలు ఉన్నాయి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా విగ్రహం రూపాలను మార్చడం సరికాదని బీజేపీ అంటోంది. ఇటీవల తెలంగాణ గేయం విషయంలోనూ వివాదం నెలకొన్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం పాత గేయం స్థానంలో కొత్త గేయాన్ని తీసుకొచ్చింది. తాజాగా తెలంగాణ తల్లి విగ్రహం విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం గత రూపాన్ని మారుస్తూ ఓ సాధారణ మహిళ రూపాన్ని తలపించేలా కొత్త రూపాన్ని రూపొందించింది.

అప్పటికీ.. ఇప్పటికీ తేడాలివే..

పాత తెలంగాణ తల్లి విగ్రహంలో తెలంగాణ తల్లి జరీ అంచు పట్టు చీర ధరించగా.. కొత్త విగ్రహంలో పసుపు పచ్చ అంచుతో ఆకుపచ్చ చీర ధరించి ఉంది. పాత విగ్రహంలో తలకు కిరీటం, చేతిలో బతుకమ్మ ఉండగా.. కొత్త విగ్రహంలో కిరీటం, చేతిలో బతుకమ్మ లేదు. గత విగ్రహంలో తెలంగాణ తల్లి చేతికి బంగారు గాజులు ఉండగా, ప్రస్తుతం మట్టి గాజులు ధరించి తెలంగాణ తల్లి విగ్రహం కనిపిస్తోంది. గత విగ్రహం రాజమాతలా ఉందనే విమర్శలు రాగా.. కొత్త విగ్రహం సాధారణ మహిళ రూపాన్ని తలపిస్తోంది. పాత విగ్రహంలో వెండి మెట్టెలు, నగలు కిరీటం ఉండగా.. కొత్త విగ్రహంలో మెడలో కంటి ఆభరణం మాత్రమే కనిపిస్తోంది. పాత విగ్రహంలో కుడి చేతిలో మక్క కంకులు ఉండగా.. కొత్త విగ్రహం కుడి చేతిలో అభయ హస్తం కనిపిస్తోంది. పాత విగ్రహంలో ఎడమ చేతిలో బతుకమ్మ ఉండగా.. కొత్త విగ్రహంలో ఎడమ చేతిలో వరి, జొన్న, సజ్జ కంకులు ఉన్నాయి. రెండు విగ్రహాల రూపాలకు స్పష్టమైన తేడా కనిపిస్తోంది.

## రేపు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశం

-మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు.

**ఏం విగ్రహమంటూ కేటీఆర్ ఆగ్రహం**

సచివాలయంలో ఏర్పాటు చేస్తోంది తెలంగాణ తల్లి విగ్రహమా? లేక కాంగ్రెస్ తల్లి విగ్రహమా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని మండిపడ్డారు. నాలుగేళ్ల తర్వాత తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ ఉండాలో అక్కడే ఉంటుందన్నారు. అలాగే రాజీవ్ గాంధీ విగ్రహం ఎక్కడ ఉండాలో అక్కడికే పంపిస్తామన్నారు.

## కేసీఆర్ హయాంలో విద్యా వ్యవస్థ సర్వనాశనం..

-మొదటిపేజీ తరువాయి

మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ...తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశామని వివరించారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలతో అన్నికూలల అభివృద్ధికి పునాదులు పడుతున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. కేసీఆర్ హయాంలో విద్యవ్యవస్థను సర్వనాశనం చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు.సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయమనే నినాదంతో ముందుకు కొనసాగుతున్నామని అన్నారు. ఒక సంవత్సర కాలం పూర్తి చేసుకోవడంలో భాగంగానే 800 మెగావాట్ల యాదాద్రి పవర్ ప్లాంట్ ను మిర్యాలగూడ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి ప్రారంభిస్తుండటం సంతోషదాయకమని చెప్పారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఈ సంవత్సర కాలంలో ఇరిగేషన్, విద్యుత్ రంగంలో ఎంతో అభివృద్ధి సాధించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

**ఉద్యోగాలు భర్తీ చేశాం: మంత్రి పొన్నం ప్రభాకర్**

గురుకుల, డీఎస్సీ బోర్డుల ద్వారా విద్యార్థులకు న్యాయమైన విద్య అందించేందుకు ఉద్యోగాల భర్తీ చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.కోట్లు ఖర్చైనా విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. సమీకృత పాఠశాలతో నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్య లభిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.

**చరిత్రలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో వరి సాగు: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

మంత్రి ఉత్తమ్ హయాంలో హుజూర్ నగర్, కోదాడ అభివృద్ధి చెందుతున్నాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కాంగ్రెస్ హయాంలో చరిత్రలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో వరి సాగు జరిగిందని అన్నారు. గురుకులాల్లో అరకొర వసతులను అధిగమించడానికి సమీకృత పాఠశాలల నిర్మాణం చేపట్టామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

## అంబేద్కర్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారు

-మొదటిపేజీ తరువాయి

రాజకీయ నాయకుడు ఇంటికి వచ్చి రెండు చేతులు జోడించి దండం పెట్టేవాడు కాదు అన్నారు. హిందూ వివాహ చట్టం ద్వారా అనగదొక్కబడిన మహిళలకు హక్కులు కల్పించారని అందుకోసం ఆయన తన న్యాయశాఖ మంత్రి పదవిని వదులుకున్నారని గుర్తు చేశారు. ఆయన కృషి ద్వారా వచ్చిన హిందూ వివాహ చట్టం మూలంగా మహిళలకు ఆస్తిలో వాటా, విడాకులకు చట్టబద్ధత లభించింది అన్నారు. మహిళలకు మెటర్నిటీ లీవ్, మైనింగ్ లేబర్ యాక్ట్ ఇవన్నీ ఒక వర్గానికి సంబంధించిన హక్కులు కాదు అన్నారు. 8 గంటల పని విధానాన్ని అమల్లోకి తెచ్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు మేడే సందర్భంగా అందరూ దండ వేయాలని అన్నారు. అంబేద్కర్ మనదేశంలో పుట్టడం మనందరి అదృష్టం, ఆయన ద్వారా అద్భుతమైన రాజ్యాంగం మన దేశానికి అందుబాటులోకి వచ్చింది అన్నారు. బాబాసాహెబ్ జీవితంలోని అనేక సంఘటనలను ఆయన పాజిటివ్గా తీసుకున్నారని.. బడిలో కూర్చునే అవకాశం ఇవ్వకపోయినా బడి బయట కూర్చుని పంతం పట్టి చదువుకుని కొలంబియా విశ్వవిద్యాలయం వరకు వెళ్లారని నేడు యావత్ ప్రపంచం బాబాసాహెబ్ గురించి మాట్లాడుకునే స్థాయికి చేరుకున్నాడని అన్నారు. సమాజంలో అసమానతలు తగ్గించడానికి ఆయన అనేక విద్యాసంస్థలు స్థాపించారని తెలిపారు. భారతదేశంలో సకల సమస్యల పరిష్కారానికి భారత రాజ్యాంగం ఒక్కటే ఆధారం అని మనమంతా బలంగా విశ్వసిస్తే అది మనల్ని కాపాడుతుంది అన్నారు. ప్రియాంబుల్ ను అందరూ నెలకు ఒకసారైనా చదవాలని, భారత రాజ్యాంగ సారం మొత్తం ఆ ఒక్క పేజీలో ఉంటుందని తెలిపారు. తాను ప్రియాంబుల్ అమలు నిత్యం ప్రయత్నిస్తానని తెలిపారు. మనదేశంలో అద్భుతమైన మానవ వనరులు ఉన్నాయి అవి జాతుల మధ్య పోరాటంతో నిర్వీర్యం అవుతున్నాయి, అది లేకుండా ఉంటే భారతదేశం ఇప్పటికే ప్రపంచంలో మొదటి స్థానంలో ఉండేది అన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని అంబేద్కర్ చూపిన మార్గాన్ని యావత్ రాష్ట్ర ప్రభుత్వం బలంగా విశ్వసించి ఈ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ఒక ఏడాదిలో రెసిడెన్షియల్ పాఠశాలలకు 70 కోట్లు ఖర్చు చేస్తే.. మా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి ఒక ఏడాదిలోని 5 వేల కోట్లు ఖర్చు చేస్తుందని వివరించారు. గత పది సంవత్సరాలుగా డీఎస్సీ జాడలేదు.. మేం అధికారంలోకి రాగానే 11000 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాం, మరో 6000 పోస్టులతో మరో డీఎస్సీ నిర్వహిస్తున్నామని తెలిపారు. 65 ఐటిఐ లను అడ్వాన్సుడ్ టెక్నాలజీ కేంద్రాలుగా మార్చామని తెలిపారు.


## సంపాదకీయం

# సైనిక వ్యయంతో తగ్గుతున్న ఆర్థిక వృద్ధి

సైనిక వ్యయం పెరగడం వల్ల ఆర్థిక వృద్ధి మందగిస్తుంది. సైనిక వ్యయం ఆర్థిక వృద్ధిపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. 20 సంవత్సరాల కాలంలో సైనిక వ్యయంలో 1% పెరుగుదల దేశ ఆర్థిక వృద్ధిని 9% తగ్గిస్తుంది. దేశ ఆర్థిక వ్యవస్థను సైనిక వ్యయం ఎలా ప్రభావితం చేస్తుందనే దానిపై చర్చ జరుగుతోంది. భారత దేశం సైనిక వ్యయం 2023లో 83.6 బిలియన్ల డాలర్లకు చేరుకుంది. ఇది నాల్గవ అతిపెద్ద గ్లోబల్ ఖర్చుదారుగా నిలిచింది. పెరుగుతున్న అస్థిర ప్రపంచంలో, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ వేదికపై ప్రభావం చూపేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు తమ సైనిక సామర్థ్యాలను పెంచుకుంటున్నాయి. ఉక్రెయిన్ సుదీర్ఘ యుద్ధం, అలాగే మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ప్రపంచ సైనిక వ్యయాన్ని ప్రోత్సహిస్తు న్నాయి. దేశాలు తమ బడ్జెట్‌లను రక్షణ, భద్రతకు ఎక్కువగా కేటాయిస్తున్నాయి. సిప్రి లెక్కల ప్రకారం ప్రపంచ సైనిక వ్యయం వాస్తవపరంగా 6.8 శాతం పెరిగింది. గత సంవత్సరంతో పోలిస్తే 2,443 బిలియన్లకు చేరుకుంది. సైనిక వ్యయం దేశం ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన మార్పులను కలిగిస్తుంది. ఆర్థిక దృక్కోణం నుండి, మిలిటరీపై ఖర్చు చేసే ప్రతి డాలర్ ఇతర ప్రజావసరులపై ఖర్చు చేయని డాలర్. కానీ సైనిక వ్యయం ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది. ఎందుకంటే ఇది వస్తువులు, సేవల కోసం ప్రైవేట్ రంగంలోని వనరులను నిర్దేశిస్తుంది. సైనిక వ్యయం పౌర సాంకేతికత అభివృద్ధిని కూడా ప్రోత్సహిస్తుంది. మూలధనం అంతంత మాత్రంగా ఉన్నందున, సైనిక వ్యయం తప్పనిసరిగా ఇతర రంగాల్లో తక్కువ వ్యయం అవుతుంది. రాబడిని మించిన ఏదైనా ప్రభుత్వ వ్యయం జాతీయ రుణాన్ని పెంచుతూ లోటుకు దారితీస్తుందని పరిగణించినప్పుడు ఈ వాస్తవం అత్యవసరం కావచ్చు. సైనిక వ్యయం దేశం ఆర్థిక వ్యవస్థను అనేక విధాలుగా ప్రభావితం చేస్తుంది. ప్రైవేట్ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించడం, ఇతర ప్రభుత్వ వ్యయం నుండి డ్రా చేయడం, జాతీయ రుణానికి దోహదం చేయడం వంటివి. స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం 2023లో అత్యధికంగా ఖర్చు చేసిన ఐదు దేశాలు యునైటెడ్ స్టేట్స్, చైనా, రష్యా, ఇండియా, సౌదీ అరేబియా. మొత్తంగా ఈ దేశాలు ప్రపంచ సైనిక వ్యయంలో 60 శాతంగా ఉన్నాయి. 2023లో అమెరికా సైనిక వ్యయం 2.3 శాతం పెరిగి 916 బిలియన్లకు చేరుకుంది. చైనా తన సైనిక వ్యయాన్ని 6 శాతం పెంచగా, రష్యా తన సైనిక వ్యయాన్ని 24 శాతం, భారత్ 4.2 శాతం , సౌదీ అరేబియా తన 4.3 శాతం పెంచాయి. స్వేచ్ఛా- మార్కెట్ ఆర్థిక శాస్త్ర పితామహుడు ఆడమ్ స్మిత్ సమాజాన్ని రక్షించడం ప్రభుత్వ ప్రాథమిక విధుల్లో ఒకటిగా, సహేతుకమైన పన్నుల కోసం సమర్థనగా గుర్తించాడు. అన్నింటికంటే సైన్యం దేశాన్ని రక్షించగల సామర్థ్యాన్ని కలిగి ఉండేలా ప్రభుత్వం ప్రజల తరపున వ్యవహరిస్తోంది. సైనిక వ్యయం ప్రత్యేకమైనది. ఇది పబ్లిక్ ఫండింగ్‌కు ప్రైవేట్ ప్రత్యామ్నాయాన్ని కనుగొనడం సవాలుగా ఉన్న ప్రాంతం. దేశం మిలిటరీని నిర్వహించడానికి ఆర్థిక బాధ్యత వహించేంత విశ్వసనీయమైనది. మూలధనం అంతంత మాత్రంగా ఉన్నందున, సైనిక వ్యయం తప్పనిసరిగా ఇతర రంగాల్లో తక్కువ వ్యయం అవుతుంది. రాబడిని మించిన ఏదైనా ప్రభుత్వ వ్యయం జాతీయ రుణాన్ని పెంచుతూ లోటుకు దారితీస్తుందని పరిగణించినప్పుడు ఈ వాస్తవం అత్యవసరం కావచ్చు. ఒక దేశం మిలిటరీపై అధికంగా ఖర్చు చేసినప్పుడు, అది దాని బ్యాలెన్స్ షీట్‌పై గణనీయమైన ప్రభావాలను చూపుతుంది. అప్పులు పెరిగే కొద్దీ, వడ్డీ, అప్పుల ఖర్చు తరచుగా పెరుగుతాయి. పెరిగిన రుణం చివరికి ఆర్థిక వృద్ధిని తగ్గిస్తుంది. పన్నులను పెంచవచ్చు. అమెరికా చరిత్రాత్మకంగా దేశీయ, అంతర్జాతీయ రుణదాతల నుండి ఉదారంగా రుణ నిబంధనలను పొందింది. ఇది లోటును తగ్గించడానికి, సైనిక వ్యయాన్ని తగ్గించడానికి రాజకీయ ఒత్తిడిని తగ్గిస్తుంది. తగ్గిన సైనిక వ్యయం, తగ్గిన జాతీయ రుణం కోసం కొంత మంది న్యాయవాదులు తరచుగా అధిక జాతీయ రుణం వల్ల కలిగే ఆర్థిక పరిణామాలతో వాదనను ముడిపెడతారు. ఈ పరిణామాలలో ద్రవ్యోల్బణం, వృద్ధి మందగించడం, మౌలిక సదుపాయాల వంటి ముఖ్యమైన ఖర్చుల కోసం భవిష్యత్తులో నిధుల కొరత ఉన్నాయి. సైనిక వ్యయం విచక్షణతో కూడిన వ్యయంలో ఎక్కువ శాతం ఉంటుంది. మిలిటరీ వ్యయం కేవలం ఖర్చుతో మాత్రమే నిర్వచించబడదు. వాస్తవానికి, రక్షణ వ్యయం ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది. ఉద్యోగాలను సృష్టించగలదు. పౌర వ్యాపార రంగాల అభివృద్ధికి దారి తీస్తుంది. దళాలకు మద్దతు ఇవ్వడంతో పాటు, సైనిక వ్యయం చురుకైన విధి సిబ్బందికి మద్దతుగా గణనీయమైన మొత్తంలో ఆర్థిక మౌలిక సదుపాయాలను సృష్టిస్తుంది. సైనిక వ్యయం ఫలితంగా ప్రైవేట్ వ్యాపారాలు కూడా పుట్టుకొచ్చాయి. సైనిక వ్యయాన్ని విమర్శించే వారు ప్రతిభ, సాంకేతిక నైపుణ్యాలను పౌర రంగాల నుండి సైనిక పరిశోధన అయినప్పటికీ, సైనిక, పౌరరంగాల మధ్య పరస్పర చర్య తక్కువ కట్ అండ్ డ్రైగా ఉంటుంది. వాస్తవానికి సాంకేతికత, ప్రతిభ తరచుగా సైనిక, పౌర పాత్రల మధ్య ముందుకు వెనుకకు ప్రవహిస్తుంది. ఇతర అనువర్తనాలతో పాటు మైక్రోవేవ్, ఇంటర్నెట్, గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్స్ సృష్టికి సైనిక పరిశోధన చాలా ముఖ్యమైనది. ఆర్థిక వ్యవస్థలో పరిమిత వనరులు ఎలా కేటాయించబడతాయో మరొక వస్తువుకు బదులుగా ఒక వస్తువు లాభం లేదా నష్టాన్ని వివరించడానికి మోడల్ తరచుగా ఉపయోగించబడుతుంది. ఇది చాలా సరళంగా ఉన్నప్పటికీ మోడల్ నిజమైన ప్రశ్నను లేవనెత్తుతుంది. సైనిక వ్యయం తగినంత మొత్తం ఏమిటి, అవసరమైన స్థాయి కంటే ఎక్కువ ఖర్చు చేసిన ప్రతి అదనపు డాలర్ ఏదైనా ఇతర ప్రయోజనం కోసం ప్రజా వ్యయానికి నష్టం. ప్రజాస్వామ్యంలో ఆ సమస్య బహిరంగంగా ఎన్నుకోబడిన అధికారులచే చర్చించబడుతుంది. సంవత్సరానికి మారుతూ ఉంటుంది. సైన్యంపై ఎక్కువ ఖర్చు చేయడం అంటే మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ లేదా సామాజిక సేవలు వంటి రంగాలపై తక్కువ ఖర్చు చేయడం. ఇటీవలి సంవత్సరాల్లో విదేశాల్లో సైనిక ఒప్పందాలు నిలిపివేయడంతో మొత్తం బడ్జెట్‌లో అమెరికాలో సైనిక వ్యయం తగ్గుతోంది.

## విధి నిర్వహణ సరేసరి

# హక్కుల మాటేమిటి మరి



1792లో డిసెంబర్ 7వ తేదీన భారత దేశంలో పోలీసు వ్యవస్థను ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రవేశపెట్టింది. 1857 తిరుగుబాటు తర్వాత బ్రిటిష్ ప్రభుత్వం,17 ఆగష్టు 1860 నాడు పోలీస్ కమీషన్ ఏర్పాటు చేసింది. పోలీస్ కమీషన్ తన, నివేదికను 3 అక్టోబర్ 1860, నాడు సమర్పించింది. భారతదేశం లోని పోలీసు సంస్థల గురించిన వివరాలను సేకరించడం, పోలీసు వ్యవస్థలో కొన్ని సంస్కరణలను చేయటం, ఉన్న వాటిని అభివృద్ధి చేయటం గురించి సలహాలు ఇవ్వటము ఈ పోలీసు కమీషన్ విధులు. 22వ మార్చి, 1861న పోలీసు నియంత్రణ కోసం ఒక చట్టం అలా ఏర్పడింది. దీని ఆధారంగానే, నేటికీ అమలులో ఉన్న పోలీస్ చట్టము 1861 ఏర్పడింది. శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు, ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరక్కుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ పోలీసు వ్యవస్థ. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేము, బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు పోలీసేనన్నది నగ్న సత్యం. అత్యవసర సర్వీసుల చట్టం ప్రకారం క్రమశిక్షణతో పనిచేస్తూ, శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన పోలీసు వ్యవస్థలో కానిస్టేబుళ్ళు కనీసం ప్రాథమిక హక్కులకు కూడా నోచుకోవడం లేదు. బ్రిటిష్ పరిపాలన అంతమై డెబ్బది ఏడు వసంతాలు దాటినా, వారు రూపొందించిన పోలీసు వ్యవస్థలో, ఆశించిన స్థాయిలో, అధునిక సమకాలీన సమాజ పరిస్థితుల కనుగుణంగా, మౌలిక మార్పులు చోటు చేసుకోక పోవడం శోచనీయం. పెరుగుతున్న జనాభా దృష్ట్యా, ఇన్నేళు ళ్గా జరుగుతున్న రిక్రూట్మెంట్ తర్వాత కూడా, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది కూడా తక్కువే. ఉన్న పోలీసు ఉద్యోగులు, వ్యయ ప్రయాసల కోర్చి అదనపు పని గంటలలో శక్తికి మించి శ్రమిస్తున్నప్పటికీ, వీరి శ్రమకు తగిన ఫలితం లభించకపోగా, పడిన కష్టానికి కనీస గుర్తింపునకు సైతం నోచుకోవడం లేదు. ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగులవలె, పోలీసు సిబ్బందికి కనీస సెలవులు, పండగ సెలవులు కూడా వర్తింపక పోవడాన్ని బట్టి వారి ఇబ్బందులు ఎలా ఉంటాయో ఊహించు కోవచ్చు. ఈ శాఖ సిబ్బందికి కేవలం 15 క్యాజువల్ లీవులు, 15 ప్రత్యేక అనుమతి సెలవులు మాత్రమే ఉంటాయి. అయితే పై అధికారి దయాదాక్షిణ్యాలపై ఈ సెలవులను వాడుకునే అవకాశాలుంటాయి. పోలీసు శాఖ సామర్థ్యం, పనితీరు ఆ శాఖలోని క్రింది స్థాయి ఉద్యోగులైన కానిస్టేబుల్లు మరియు హెడ్ కానిస్టేబుల్స్ పైననే ఆధార పడి ఉంటుందనేది నగ్నసత్యం. విధి నిర్వహణలో, ప్రత్యక్షంగా ప్రజలకు అందుబాటులో ఉండేది వారు. ప్రజల నుండి ఎదురయ్యే ప్రతిఘటనలు, ఛీత్కారాలు, విమర్శలు, ప్రమాదాలూ అనుభవించాల్సిందే వీరే. ఎప్పుడు ఏ విధి నిర్వహణ చేయాలో, తెలియని స్థితిలో, ఎక్కడికి వెళ్ళాలో, కనీసం కట్టుకున్న ఇల్లాలు, కుటుంబ సభ్యులకు కూడా చెప్పకుండా వెళ్ళాల్సిన దుస్థితులు అను క్షణం ఎదురవుతూనే ఉంటాయి. ఎనిమిది గంటల పని దినాలు ఈ శాఖ ఉద్యోగులకు ఏనాడు వర్తించవు. ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి, రౌడీలు, గూండాలు, దొంగలు, సాయుధులైన అజ్ఞాతులతో ప్రాణాలకు తెగించి తలపడడం, రాత్రివేళల్లో ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో వీరు కర్తవ్య నిర్వహణలో భాగంగా మేల్కొని ఉండడం, గాలింపు చర్యల పేరిట అంధకారంలో, కీకారణ్యంలో, చెట్టూ, పుట్టా పట్టుకు తిరగడం అనూహ్య ప్రమాదాలకు గురికావడం పోలీసులకు నిత్య కృత్యమే అవుతున్నది. తమ ప్రాంతానికి ప్రముఖులెవరైనా వస్తే, మారుమూల గ్రామాలకు వారు వెళితే, బందోబస్తులో భాగంగా, గంటల కొద్దీ, ఒకోసారి రోజుల ముందే ఆ ప్రాంతానికి వెళ్ళి, వి.ఐ.పి.లు వచ్చి వెళ్ళే వరకూ, రాత్రి, పగలూ తేడా లేకుండా పడిగాపులు గాస్తూ, శ్రమకోర్చి, ఎండా, వానా, చలికి వెరవక ధర్మ నిష్టతో , కార్యదీక్షతో పనిచేసినా, అప్పుడప్పుడూ ఉన్నతాధికారుల అగ్రహానికి గురి కాక తప్పని పరిస్థితులు ఎదురవడం బాధాకరం. ఇవన్నింటికి తోడు అధికారుల కనుసన్నలలో మెదులుతూ, వారికి అనుకూలంగా నడుచుకుంటూ స్వంత పనులు గాలికొదిలి, అధికారుల పనులను చేయక తప్పని దుస్థితులు వారికి చర్విత చర్వణాలే అవుతున్నాయి. ఇన్ని ఇబ్బందులను, సవాళ్ళను ఎదుర్కొని, చిత్తశుద్ధితో, కార్యదీక్షా దక్షతతో, అంకితభావంతో విధులను నిర్వర్తించినా, ప్రశంసలూ, అవార్డులు, పురస్కారాలూ, బహుమానాలూ, ఎక్కువగా అధికారులకే దక్కుతాయనేది నిర్వివాదాంశం. పోలీసు కానిస్టేబులుకు కచ్చితమైన పని గంటలుండాలని, ఎనిమిది గంటలకు మించి పని చేయిస్తే, ఆ శ్రమకు ప్రతిఫలం అందించాలని గతంలో "ధర్మవీర కమిషన్" సూచించారు. అది ఏనాడు అమలుకు నోచుకోక పోవడం విచారకరం. పోలీసు వ్యవస్థలో మార్పు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కమిషన్లను వేసినా, వాటి సూచనల అమలులో, పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయం. "సమాజ రక్షణే ప్రథమ కర్తవ్యంగా, చట్ట పరిరక్షణే ధ్యేయంగా", ప్రజా రక్షణకై నిరంతరం శ్రమిస్తున్న పోలీసులు "స్వీయ రక్షణే" నేటి పరిస్థితుల్లో కరువు కాగా, త్యాగశీలులైన రక్షక భటులు తీవ్రవాదులకు టార్గెట్లుగా మారుతూ, అనుక్షణం ప్రమాదం అంచున పయనిస్తూ, విధినిర్వహణలో మమేకమవుతున్నారు. గత తెలంగాణ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థ బలోపేతానికి కొంత కృషి చేసింది. తాజా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు శాంతి భద్రతల నిర్వహణ కోసం 350 కోట్ల రూపాయల నిధులను కేటాయించగా, పోలీసు స్టేషన్లకు పెద్దమొత్తంలో కొత్త వాహనాలను సమకూర్చిన ఘనత కూడా టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కింది. రాష్ట్రంలో ప్రతి పోలీసు స్టేషన్ కు అధునాతన సౌకర్యాలతో కూడిన వాహనాలు ఉండాలనే ఉద్దేశ్యంతోనే మొత్తం 600 టాటా సుమోలు, 1600 ఇన్నోవాకార్లు, 1500 మోటారు సైకిల్ కొనుగోలు తో పాటు, ప్రతి నెల పోలీస్ స్టేషన్ నిర్వహణకు, కమిషనరేట్ పరిధిలోని పోలీసు స్టేషను 75 వేలు, జిల్లా కేంద్రంలోని పోలీసు స్టేషను 50 వేలు, పట్టణ మండల పోలీసు స్టేషన్లకు 25 వేల చొప్పున నిధులను సమకూర్చి పోలీసు వ్యవస్థను పటిష్టం పరిచారు. ఇటీవల 'హోంగార్డు'లకు జీతభత్యాలను కూడా పెంచింది. పోలీసులకు, వారాంతరపు సెలవులను ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం ఆచరణపై దృష్టి సారించ లేక పోయింది. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవలే పోలీస్ రిక్రూట్మెంట్ చేపట్టింది. ప్రధానంగా "మీ వెంటే మేమున్నాం" అంటూ వారికి అన్ని విధాలా అభయహస్తం అందిస్తూ, "మీ సంక్షేమమే మాకు ముఖ్యం" అనే భరోసా కలిగిస్తూ, పోలీసుల సంపూర్ణ విశ్వాసాన్ని చూరగొనేలా నూతన రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# ఉద్దిష్టమైనది సుబ్రహ్మణ్య షష్ఠి



మార్గశిర శుద్ధ షష్టిని సుబ్రహ్మణ్య షష్టి అంటారు. దీనినే చంపా షష్ఠి, ప్రవార షష్ఠి, సుబ్బరాయుడు షష్టి, తమిళు లు దీనిని స్కంద షష్టి అని అంటారు. మార్గశిర శుద్ధ షష్ఠినాడు దేవసేనతో సుబ్రహ్మణ్య స్వామికి వివాహము జరిపించిన దిన నేపథ్యాన్ని "శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి" గా వ్యవహరిస్తారు. శివుని కుమారుడైన సుబ్రహ్మణ్య స్వామి కి..షణ్ముఖుడు, స్కందుడు, కార్తికేయుడు, వేలాయుధుడు, శరవణభవుడు, గాంగేయుడు, గుహుడు, సేనాపతి, స్వామి నాధుడు, సుబ్రహ్మణ్యుడు, మురుగన్, అనే పేర్లు ఉన్నాయి. పూర్వం మూడులోకాలను భయ భ్రాంతులచే పీడిస్తున్న "తారకాసుర" అనే రాక్షస సంహారం కోసం దేవతలు బ్రహ్మదేవుని శరణు వేడారు. బ్రహ్మ ఈశ్వర తేజాంశ సంభవు ని వల్లనే తారకుడికి మరణం ఉంటుందని అని తెలపగా శివుని దేవతలు ఒప్పించి, హిమవంతుని పుత్రిక అయిన పార్వతీదేవితో వివాహం జరిపించారు. ఒకనాడు పార్వతీ పరమేశ్వరులు ఏకాంత ప్రణయానందగా ఉన్న సమయంలో అగ్నిదేవుడు పావురం రూపంలో వారి ఏకాంత మందిరంలోకి వెళ్ళగా, గమనించిన పరమ శివుడు తన దివ్య తేజస్సును ఆ అగ్నిహోత్రునిలోకి ప్రవేశ పెడతాడు. దానిని భరించలేక ఆ దివ్య తేజమును గంగానదిలో విడచి పెడతాడు. ఆ తేజము నదిలో స్నానమాడుచున్న షట్‌కృత్తికల దేవతల గర్భాన ప్రవేశిస్తుంది. ఆ రుద్ర తేజమును వారు భరించలేక పొదలలో విసర్జిస్తారు. ఆరుముఖాల తేజస్సుతో ఒక దివ్యమైన బాలుడుగా ఉద్భవిస్తాడు. ఈ విషయం తెలుసుకున్న పార్వతీ పరమేశ్వరులు రుద్రాంశ సంభూతునిగా ఆ షణ్ముఖుని అక్కున చేర్చుకుని కైలాసం తీసుకుని వెళతారు. ఆ బాలుడు గంగాగర్భంలో తేజో రూపంలో ఉన్నందుకు గాంగే యుడని, షట్ కృత్తికలు వానిని పెంచి పెద్దచేసిన కారణం వల్ల మరియు ఆరుముఖాలు కలవాడు అగుటవల్ల షణ్ముఖు డని, కార్తీకేయుడని, అతడు గౌరీశంకరుల పుత్రుడగుటచే కుమారస్వామి అని, సుబ్రహ్మణ్య స్వామి అని పేర్లతో పిలువ బడ్డాడు. కారణజన్ముడైన ఈ బాలున్ని పార్వతి పరమేశ్వరులు దేవతలు కోరిక మేరకు కుమార స్వామిగా చేసి, దేవతల సర్వసైన్యాధ్యక్షునిగా నియ మించి పరమేశ్వరుడు "శూలం" మొదలైన ఆయుధాలను ఇవ్వగా, ఆ జగన్మాత పార్వతి కుమారుని దీవించి "శక్తి" అను ఆయుధాలను ఇచ్చి సర్వ శక్తివంతుడిని చేయగా నెమలి వాహనారూఢుడై ఆరు ముఖాలు పన్నెండు చేతులతో ఉగ్రరూపం దాల్చి ఆరు చేతుల తో ధనస్సులను మరో ఆరు చేతులతో బాణాలు ధరించి రాక్షస సేనను ఒకేసారి సంహరించాలని తలచి "సర్పరూపం" దాల్చి రాక్షసు లను, భీకర యుద్ధములో తారకాసురుని సంహరించి విజయుడైనాడు. సర్వశక్తి స్వరూపుడైన ఈ స్వామికి దేవేంద్రుడు దేవసేనతో వివాహము జరిపించిన ఈ రోజును "శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి" గా పిలుచు కుంటున్నాము, "శ్రీవల్లి దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి" వారికి భక్తులు కళ్యాణో త్సవములు, సహస్రనామ పూజలు అత్యంత వైభవంగా జరుపుతూ ఉంటారు. ఈ స్వామి ఆరాధనవల్ల నేత్రరోగాలు, చర్మవ్యాధులు తగ్గుతాయని పెళ్లికాని వారికి వివాహం జరిగి సత్ సంతాన సౌభాగ్యం కలిగి ఆయురారోగ్య ఐశ్వర్యములతో వర్ధిల్లు తారని భక్తుల విశ్వాసం. అలా సంతానం కలిగిన వారు శ్రీ స్వామివారి సహస్ర నామాలలో ఇష్టమైన పేరును వారి బిడ్డలకు పెట్టుకుంటారు. సుబ్రహ్మణ్యా నికి పాము పూజకు సంబంధం ఉంది. మూలాధారము నుండి సహస్రారము వఱకు వెన్నెముక (బ్రహ్మదండి) మధ్యనుండి సర్పాకారముగ వ్యాపించి యుండు కుండలినీ శక్తి అన బడు సుషమ్నానాడియే సుబ్రహ్మణ్యేశ్వరుడు. అజ్ఞాన దశ యందు మనస్సు ప్రపంచా భిముఖమై యుండుటం చేసి వృత్తులన్నియు సుషమ్నా మార్గమున అధోముఖ వ్యాప్తి కలిగి యుండునపుడు కుండలి నీ (సర్పము = సుబ్రహ్మణ్య ము) పుచ్ఛము సహస్రార మందును, శిరస్సు మూలాధార మందును గలిగి యుండును. సమాధినిష్ఠ, (జ్ఞానావస్థ) యందు పుచ్ఛము మూలాధార మందును, శిరస్సు సహస్రార మందును కలిగి యుండును. అపుడు సర్పాకారుడగు సుబ్రహ్మణ్యుడు తన పడగ సహస్రార కర్ణిక యందుండు శివునిపై యుండును. ఈ కారణము వలన శివుండు నాగాభరణుడు అయినాడు. శివున కాభరణమగుట చేత సర్పరూపియగు సుబ్రహ్మణ్యు నకు పూజ్యత కలిగింది. జాతకంలో కుజ దోషం, కాలసర్ప దోషంచే సకాలంలో వివాహం కానివారు వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణాలను షష్ఠినాడు చేయటం కనిపిస్తుంది. నాగ ప్రతిష్ట చేసిన వారికి సంతానం కలుగుతుం దనే నమ్మకం భక్తులలో ఉంది. తమిళ నాడు ప్రాంతాలలో ఈ రోజున కావడి మొక్కును తీర్చటం ఆనవాయితీగా కనిపిస్తుంది.

# లాభాల బాటలో ఆర్టీసీ

### రూ.69 లక్షల నుంచి రూ.11 కోట్ల రూపాయలకు చేరిన వనపర్తి డిపో ఆదాయం

### ఆర్టీసీ ఉద్యోగుల యూనియన్లను రద్దుచేసి ఉన్న ఆస్తులను తెగినమ్మిన చరిత్ర బి ఆర్ ఎస్ పాలకులదని

### వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** కాంగ్రెస్ ప్రభుత్వంలో లాభాల బాటలో ఆర్టీసీ నడుస్తుందని 69 లక్షల నుంచి 11 కోట్ల వరకు వనపర్తి డిపో ఆదాయం పెరిగిందని ప్రజా పాలన ఉత్సవాలలో భాగంగావనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు.

గత ప్రభుత్వ పాలనలో అంతంత మాత్రమ ఆదాయంతో అవస్థలు ఎదుర్కొన్న ఆర్టీసీ నేడు నేడు కోట్ల రూపాయల ఆదాయంతో ముందుకు దూసుకుపోతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారుఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వనపర్తి ఆర్టీసీ బస్టాండ్ లో నిర్వహించిన విజయోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ ఆస్తులను తెగ నమ్మి సొమ్ము చేసుకున్నారు తప్ప ఆర్టీసీ బలోపేతానికి ఏమాత్రం కృషి చేయలేదని ఎమ్మెల్యే విమర్శించారుతమ కష్టాలు చెప్పుకునేందుకు కూడా వీలు లేకుండా యూనియన్లను రద్దుచేసి నియంత పాలన కొనసాగించారని దుయ్యబట్టారునేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక్క సంవత్సరంలోనే ఆర్ టీ సి కోట్ల రూపాయల లాభాలను గడుస్తోందని ఆయన అన్నారుఆర్ టీ సి లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని నిరుపేద కుటుంబాలకు ఇది ఎంతో ఉపయోగంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు వనపర్తి డిపో నుంచి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే చెప్పారుమహిళలను ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులేసేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని ఈ క్రమంలోనే ఆర్టీసీలో కొత్తగా కొనుగోలు చేసే బస్సులను మహిళా సంఘాల భాగస్వామ్యంతో కొనుగోలు చేస్తుందని ఆయన వివరించారుఅదేవిధంగా ఆర్టీసీలో వెల్ఫేర్ కమిటీలను ఏర్పాటు చేసి సేవలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం దృష్టి సారించిందన్నారుఆర్టీసీ కార్మికులకు ఎలాంటి సమస్యలు లేకుండా కడుపులో పెట్టి చూసుకునేందుకు నియోజకవర్గంలో నేనున్నానని ఎలాంటి సమస్యలను తన దృష్టికి తీసుకురావాల్సిందిగా ఎమ్మెల్యే కార్మికులకు సూచించారుకార్యక్రమంలో వనపర్తి పట్టణ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు జయసుధ మధుగౌడ్, చీర్ల సత్యం సాగర్, విభూది నారాయణ, డిపో మేనేజర్ వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం కమీషనర్లను నియమించాలని వినతి

### సానుకూలంగా స్పందించిన స్పీకర్ గడ్డం ప్రసాద్



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** హైదరాబాద్ లో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ని మినిస్టర్ క్వార్టర్స్ లో సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు ఉందన్నారు. అతి తొందరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆర్టిఐ కమిషనర్లను నియమించేందుకు కృషి చేస్తా అన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, 30రోజుల్లోగా ఇవ్వ వలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచినా ఇవ్వడం లేదని ఆయన అన్నారు. సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీఐ కమిషనర్లను నియమించాలని, సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత




### మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో గుమ్మకొండ చిన్న రాములు ఆకస్మాతుగా మృతి చెందాడు .మృతి విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతుని కుటుంబాన్ని పరమార్శించి, మృతుని కుమారుడు జలెందేర్ కు 3000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు.మృతుని కుటుంబానికి అన్నివిధాలా అందుబాటులో ఉంటామని, అన్ని విధాలుగా ఆధుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ఛైర్మెన్ కొమ్మగోని రవిగౌడ్,వైస్ ఛైర్మెన్ వీరెడ్డి శ్యామ్ సుంధర్ రెడ్డి , యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎముక శ్రీహరి, నాయకులు పెరుమాల్ల శ్రీశైలం, మొక్తాల బాల్ జంగయ్య,కుర్వ సంఘం అధ్యక్షుడుచిక్కొండబీరయ్య,డొక్కా జంగయ్య,నాప మల్లయ్య, కుమ్మరి శ్రీరాములు, ఎముక రాము, చిక్కొండ శ్రీశైలం, డొక్కా బాల్ రాజ్,గుమ్మకొండ వెంకటయ్య, ఎముక జంగయ్య, పిప్పల్ల బుచ్చయ్య, పెరుమాల్ల ఆంజనేయులు, గుమ్మకొండ నిరంజన్, గుమ్మకొండ ప్రభాకర్, గుమ్మకొండమల్లేష్,గుమ్మకొండ నితిన్,మొక్తాల పవన్,తోటపల్లి నర్సింహా,డొక్కా శ్రీశైలం, తోటపల్లి యశ్వంత్, గుమ్మకొండ శివ తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లి మండలంలో ఆడబిడ్డలకు చీర బొట్టుతో ఆహ్వానం

### ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ చిన్న కుమారుడు డాక్టర్ అనిల్ డాక్టర్ భావన వివాహమహోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల డిసెంబర్ ఆదివారం 8వ తేదీన ఉదయం 11 గంటలకి తలకొండపల్లి చౌరస్తాలో రిసెప్షన్ ఏర్పాటు చేయడం జరిగింది ఈరోజు మాదాయపల్లి గ్రామంలో మహిళలకు ఉప్పల వెంకటేష్ అన్న తమ కుటుంబ సభ్యులతో కలిసి చీర బొట్టు పెట్టి మహిళలకు అందజేసి రిసెప్షన్ కు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, గ్రామ మాజీ సర్పంచ్ హైమావతి రామస్వామి, గూళ్ల సుధాకర్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, బయ్య యాదయ్య, మాదిగట్ల యాదయ్య, ముదిగొండ పెంటయ్య, మల్లేష్, గుళ్ళ శేఖర్, కద్దాల రామస్వామి, కొత్తూరు శేఖర్, సత్యం గౌడ్, భగవంతు, శ్రీశైలం, సతీష్, వినోద్, రమేష్, అంజయ్య, శ్రీరాములు, మైసయ్య, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి వివాహానికి పట్టుచీరతో పాటు 21000 వేలు ఆర్థిక సహాయం



### రాధా కృష్ణ ట్రస్టు చైర్మన్ దశరథ్ నాయక్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** పేదింటి ఆడపడుచు వివాహానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ కొండంత భరోసానిస్తోంది. మండలంలోని రావిచెడు గ్రామపంచాయతీ పరిధిలోని మద్దెలకుంట తండాకు చెందిన కాట్రావత్ దేవిదాస్య దంపతుల కుమార్తె శోభ వివాహానికి ట్రస్ట్ పట్టుచీరతోపాటు 21 వేల రూపాయల ఆర్థిక సాయం అందించింది. ఈ సహాయాన్ని స్వయంగా ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా అందించారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహది శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఉపసర్పంచ్ శారద పాండు 11000 వేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోపాల్, వసంత, మాజీ సర్పంచ్ లక్ష్మీ కస్నా , నాయకులు బాలకృష్ణ, పవన్ కుమార్, మల్లేష్, టిక్, లాల్ రమేష్, సాయి, తిరుపతి, వినోద్, జగన్, హరియ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టును గౌరవిస్తు ఏబిసిడి వర్గీకరణ చేపట్టాలి

### ఎమ్మార్పీఎస్ నాయకుడు పోలే రాజు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండల కేంద్రంలో ఏ బి సి డి వర్గీకరణ సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కల్వకుర్తి నియోజకవర్గ మాదిగ బంధుమిత్రులు

ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోలే రాజు మాదిగ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ఏబిసిడి వర్గీకరణ చేయా లని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోలే రాజు మాదిగ అన్నారు.శుక్ర వారం మండల కేంద్రంలోని గిరిజన భవ నంలో పోలే రాజు మాదిగ అధ్యక్షతన మాదిగ కులస్తుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయ కులు మబ్బు సాయిలు పోలేరాజు రామస్వా మి మాట్లాడారు. ఏబి సిడి వర్గీకరణ సాధానే ధ్యేయంగా ముందు కు సాగుతామని అన్నారు. త్వర లోనే కల్వకుర్తి లో మాదిగ కులస్తు లతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడిలకు లొంగ కుండా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఏబిసిడి వర్గీక రణను అమలు చేయాలని కోరారు.ఎస్సీ వర్గీకరణ ద్వారా అందరికీ న్యాయం జరు గుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జంగయ్య మబ్బు రామరాజు జంగయ్య వెంకటయ్య హరికృష్ణ అశోక్ వెంకటయ్య నాగేష్ రామస్వామి పుల్ల య్య అంజయ్య చంద్రశేఖర్ మల్లేష్ తదిత రులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి ఘనంగా



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** మహ్మదాబాద్ మండలం కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా టి పి సి సి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ రాములు మాట్లాడుతూ భారత రాజ్యాంగ పితామహుడు బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడు అని కొనియాడారు అదేవిధంగా మాజీ ఎంపీపీ శాంతి రంగ్య మాట్లాడుతూ ఆ మహానుభావుడి అడుగుజాడల్లో మనమందరం నడవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా బిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు దోమ వెంకటేష్, మాజీ కోఆప్షన్ నెంబర్ రహీం, మాజీ ఎంపీటీసీ అక్బర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పవన్ కుమార్, పీఈటి ముత్తాజ్, అనంతయ్య గుప్తా మాజీ సర్పంచ్ ఫల్గుణ ,రాజేశ్వర్ ,ఎన్ యాదయ్య, అశోక్ బాబు నాగన్న రవికుమార్ సురేష్ ,శ్రీను ,గోపాల్, తదితరులు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి ఘనంగా



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ గండీడ్:** గండీడ్ మండలంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న రాంజీ మాలోజి సక్పాల్ బీమాబాయి దంపతులకు జన్మించాడు ఇతని అసలు పేరు భీమారావు రాంజీ అంబ వాడేకర్ వీరి వంశీకులు మహార్ కులానికి చెందినవారు ఇతని తండ్రి బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో సుబేదారిగా పనిచేశాడు మహార్లను అస్పృశ్యులుగా చూడడం వల్ల అంబేద్కర్ చిన్నతనంలోనే అంటరానితనాన్ని ఎదుర్కొన్నాడు అంబేద్కర్ చిన్నతనంలో ఎంతో కష్టపడి చదువుకొని గొప్ప ప్రయోజకుడు అయ్యాడు భారత రాజ్యాంగాన్ని రాయడం వల్లనే భారతదేశం లో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాలు మరియు మహిళలకు హక్కులు వచ్చాయి అంబేద్కర్ యొక్క త్యాగం మరువలేనిది మనదేశంలో పుట్టినటువంటి ప్రతి ఒక్కరికి 18 ఏళ్లు నిండితే ఓటు హక్కు కావాలని ఎంతో పోరాటం చేసి సాధించి పెట్టాడు ప్రతి ఒక్కరు కూడా అంబేద్కర్ యొక్క అడుగుజాడల్లో నడవాలని చెప్పడం జరిగింది ఇతను 1956 డిసెంబర్ 6 తారీఖున శ్వాస విడిచారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణ దేవి, ఉపాధ్యాయులు బోరు కృష్ణయ్య, కె.వెంకటయ్య,కె.సికిందర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆశయాలను సంపూర్ణంగా అమలు చేయాలి

### అందరివాడు అంబేద్కర్

### స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షులు కొండోజుగోపీనాథ్



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** భారత రాజ్యాంగ నిర్మాత భారత ప్రజల భవిష్యత్తుకై అహర్నిశలు కృషిచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సంపూర్ణంగా అమలుపరిచే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని వనపర్తి జిల్లా స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షులు కొండోజుగోపీనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ల భారతదేశంలో ఎలాంటి వివక్ష లేకుండా భారత రాజ్యాంగం అమలు చేయడానికి హక్కులు కల్పించినప్పటికీ రాజ్యాంగంలోని మార్పులు చేర్పులకు వీలున్నప్పటికీ కొన్ని ఆటంక శక్తులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అడ్డు తగులుతున్నారని, ఎస్సీ ఎస్టీ బీసీలలో రిజర్వేషన్లు స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి అంటే భారత రాజ్యాంగం అమలైన నాటి నుంచి నేటి వరకు కొన్ని కుటుంబాలు మాత్రమే తరాలుగా అనుభవిస్తున్నాయని,నిజమైనపేద ఎస్సీ ఎస్టీ బీసీలకు అంబేద్కర్ ఆశయ ఫలాలు అందడం లేదని, సమ సమాజ నిర్మాణం జరిగి అంబేద్కర్ ఆశయాలు నెరవేరాలంటే కులమతాల కు కాకుండా నిజంగా వెనుకబడిన కుటుంబాలకు, వెనుకబడిన ప్రాంతాలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆనాడు అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో కూడా ఈ అంశాలు ఉన్నాయన్న విషయాన్ని మన నాయకులు పక్కన పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి జయంతుల సందర్భంగా ఈ విషయాలను ప్రభుత్వానికి గుర్తుచేసే బాధ్యత దేశ పౌరులందరికీ ఉందని ఆయన అన్నారు.

# పలు శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి పట్టణంలో శుక్రవారం పలు శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. ఈరోజు గంధం రాజు కూతురు అక్షిత వివాహం చావళ్ళనాగరాజు కుమారుడు హంసత్ తో లక్ష్మి పద్మావతి గార్డెన్ నందు జరిగింది.

ఈ వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వధూవరులను ఆశీర్వదించారు.అదేవిధంగా వేముల.బాలిశ్వర్ కూతురు వివాహం అభిలాష్ తో ఆర్.జి గార్డెన్ నందు జరిగింది. ఇట్టి వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం ఆర్.బి ఆంజనేయులు కుమారుణ్ణి నిశ్చితార్థం డాక్టర్ శిరీష తో కళ్యాణ సాయి గార్డెన్ లో జరిగింది ఇట్టి శుభకార్యానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు.

శనివారం 7 డిసెంబర్ 2024
అగ్నిధార
http://www.agnidharanews.com
నిజాల నిప్పు కణిక

# చీటికి మాటికి అరెస్టులు సరికాదు



### మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** అధికారం చేతిలో ఉందని చీటికిమాటికి బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయడం సరికాదని రాష్ట్ర ఎల్ హెచ్ పిఎస్ ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. రేవంత్ సర్కార్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని మండిపడ్డారు. అందులో భాగంగా బీఆర్ఎస్ నాయకులను వరుసగా అరెస్టు చేస్తున్నారని ఫైరయ్యారు. ప్రతిపక్షాల పైన కాకుండా పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి పోలీసులతో పాలనను కొనసాగిస్తున్నారని ఫైరయ్యారు. ముందుగా ముఖ్యమంత్రి మా ప్రాంతపు ముఖ్యమంత్రి అయినందుకు గర్వపడ్డామని ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా మా ప్రాంత ముఖ్యమంత్రి ని తిడుతుంటే సిగ్గుపడుతున్నామని తెలిపారు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలలోనే తనను 11 సార్లు అరెస్టు చేశారని మండిపడ్డారు. పనికిమాలిన పనులను మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, తులసి రామ్, శ్వేతాబునాథ్, మాజీ ఎంపిటిసి గోపాల్, నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, డైరెక్టర్ సేవ్య నాయక్ ,నరసింహ, పాండు, అంజి ,కృష్ణ ,శ్రీను, రమేష్, హెచ్ఆర్ మహేష్ , మాదారం మహేష్ ,మల్లేష్, సురేష్ ,నాగార్జున ,రాజు, భీమన్ శ్రీకాంత్ ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత 68వ వర్ధంతి



**అగ్నిధారన్యూస్ గండీడ్** :గండీడ్ మండల కేంద్రాల్లో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పూలమాలలు వేసి 68వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మహబూబ్ నగర్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు దోమ వెంకటేష్ ,గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కపులాపూర్ ఎం ఆశన్న ,సొసైటీ డైరెక్టర్ జంగాల వెంకటయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హెచ్ వెంకటయ్య ,కుందేంటి కృష్ణయ్య, కొండాపూర్ తిరుపతయ్య ,వెంకట్రాంరెడ్డి, మండల భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రెసిడెంట్ గుమ్మడాల చెన్నయ్య ,బీసీ సంఘం అధ్యక్షులు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో సేఫ్టీ రివ్యూ ..మీటింగ్




**అన్ని ధారా న్యూస్. మందమర్రి మండలం. డిసెంబర్ 6.:** మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ కార్యాలయంలో ని, కాన్ఫరెన్స్ హాల్లో జి.ఎం జి.దేవేందర్ అధ్యక్షతన సేఫ్టీ రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈనెల 09.12.2024 నుండి,19.12.2024 వరకు, నిర్వహించబోయే 55వ భద్రత పక్షోత్సవాల గురించి,ఏరియా,ప్రాజెక్ట్ ఆఫీసర్లు, ఏజెంట్లు, గని మేనేజర్లు,సేఫ్టీ ఆఫీసర్లు,ఎలక్ట్రికల్ సేఫ్టీ ఆఫీసర్లతో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రత పక్షోత్సవాలలో చేబట్టబోయే కార్యక్రమాల గురించి, అది ,కారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, ఏరియా ప్రాజెక్ట్ ఆఫీసర్లు, ఏజెంట్లు,గని మేనేజర్లు,సేఫ్టీ ఆఫీసర్లు,ఎలక్ట్రికల్ సేఫ్టీ ఆఫీసర్లు, పాల్గొన్నారు.

# మందమర్రి పట్టణంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు



**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం. డిసెంబర్ 6. :** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68 వ, వర్ధంతి సందర్భంగా.. మందమర్రి పట్టణంలో అల్ ఇండియా అంబేద్కర్ సంఘం కన్వీనర్ మొయ్యా రాంబాబు, అధ్యక్షతన జరిగినది. విశిష్ట అతిథులుగా... మంద మర్రి తహసీల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పట్టణ ఎస్. ఐ. రాజశేఖర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ నవీన్, ఇంటలిజెన్స్ బ్యూరో దిలీప్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మరియు సంఘ సభ్యులు ఉన్నారు.

# గైర్హాజర్ ఉద్యోగులకు ఫ్యామిలీ కౌన్సిలింగ్






### -ఎస్ ఓ టు జి ఎం విజయ్ ప్రసాద్

**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం. డిసెంబర్ 6.** భూగర్భగనులలో హాజరు శాతాన్ని పెంచి, సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి, అధికారి పాటుపడాలి. మీ తల్లిదండ్రులు చేసిన సమయంలో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవు. మందమర్రి ఏరియా స్థానిక సి ఈ ర్ క్లబ్ లో ..మందమర్రి ఏరియాలోని, కాసిపేట -01 %ఉ% 02 గనులలో కనీసం 100 మస్టర్లు చేయని, గైర్హాజరు ఉద్యోగులకు ఫ్యామిలీ కౌన్సిలింగ్ ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం మీ అందరి అదృష్టమని, మీ తల్లిదండ్రులు ఉద్యోగం చేసిన సమయంలో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవని, కావున ప్రతి ఒక్క ఉద్యోగి తమ యొక్క హాజరు శాతాన్ని పెంచుకొని, సంస్థ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని సింగరేణి సంస్థ కల్పిస్తున్న సదుపాయాలు మరెక్కడ లేవని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇప్పటి నుండి అయినా ఉద్యోగులు ప్రతినెల 20 మస్టర్ల చేయాలని సూచించారు. కౌన్సిలింగ్ కు 250 మందికి గాను, 100 మంది గైర్హాజరు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీ.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా హాస్పిటల్ డాక్టర్ జయవాని,డి.వై.పి.ఎం విశ్రాంత్,ఏఐటీయూసీ నాయకులు బానయ్య, సింగరేణి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# సి ఆర్ క్లబ్ లో.. సింగరేణి ఉద్యోగులకు క్వాటర్స్ కౌన్సిలింగ్



**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం. డిసెంబర్ 6. :** మందమర్రి ఏరియ సి.ఈ.ఆర్ క్లబ్ లో సింగరేణి ఎన్ సి డబ్ల్యు ఏ ఉద్యోగులకు, క్వాటర్స్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.

ఈ కౌన్సిలింగ్ కు మందమర్రి మరియు శ్రీరాంపూర్ ఏరియ లకు,99 క్వాటర్స్ ప్రకటించగా..130 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, సీనియార్టీ ప్రకారం 29 మంది ఎన్.సి.డబ్ల్యూ.ఎ మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియ ఉద్యోగులకు పారదర్శకంగా క్వార్టర్స్ కేటాయించడం జరిగిందని, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్, తెలియజేశారు.

ఈ.. కార్యక్రమంలోఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డీ.జీ.ఎం ఐ.ఇ.డి రాజన్న, డి.వై.పి.ఎం మైత్రేయ బంధు, రాజలింగు (ఒ.ఎస్) పాల్గొన్నారు.

# ఘనంగా.. బాబాసాహెబ్ బీ ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం. డిసెంబర్ 6. :** మందమర్రి పట్టణంలో ఘనంగా..

డా,బాబా సాహెబ్ బీ ఆర్ అంబేద్కర్ 68వ, వర్ధంతి సం దర్భంగా.. చెన్నూర్ నియోజ కవర్గం లోని, మందమర్రి పట్టణం లోనీ,అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించిన కంటెస్టెడ్ ఎమ్ పి %ఉ% ఎమ్మెల్యే మరియు బి ఎస్ పి చెన్నూర్ నియోజకవర్గం అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, న్యాయవాది,ఎమ్. కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్టణములో ఘనంగా.. అంబేద్కర్ 68వ వర్ధంతి



**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం. డిసెంబర్ 6. :** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో శుక్రవారం రోజున,సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ వద్ద మోయ రాంబాబు సారథ్యంలో..అంబేద్కర్ 68వ వర్ధంతి నివాళ్లను అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి పట్టణ ఎమ్మార్వో సతీష్.ఎస్సై రాజశేఖర్.మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు. పలువురు ముఖ్య అతిథులు విచ్చేసి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తులను వెలిగించి నివాళులర్పించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాల హక్కుల సాధనకై, ఎంతో కష్టపడి సామాన్య మానవునికి ఓటు హక్కు ఉండాలని,ఒక గొప్ప ఆలోచనతో ఓటు హక్కు కల్పించే ప్రక్రియను రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి మహనీయుడు అంబేద్కర్ అని కొని ఆడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మన మధ్యలో భౌతికంగా లేకపోయినా..ఆయన ఆశయాలు మన హృదయంలో మనతోపాటు,ఎల్లవేళలా కొనసాగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి,ఐడి పార్టీ దిలీప్, సకినాల శంకర్,పెండ్యాల గౌతమ్ చారి,కాసర్ల కిరణ్.సలాం, నేరెళ్ల వెంకటేష్, సారంగపాణి,ఎమ్మార్పీఎస్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తులకు అన్నదానం.



**అగ్నిధార న్యూస్ కమన్పుర్ :** కమాన్ పూర్ మండల సీనియర్ పాత్రికేయుడు ప్రస్తుత ఆంధ్రప్రభ పాత్రికేయుడు జబ్బర్ ఖాన్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని అయ్యప్ప స్వాములకు నిర్వహించారు. కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో గల ఆంజనేయ స్వామి ఆలయంలో పలువురు అయ్యప్ప స్వామి మాల ధారణ స్వాములకు మధ్యాహ్నం భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో జీ లలిత ఎంపీ ఓ భాస్కర్ అయ్యప్ప భక్తులు రమణారెడ్డి సుధాకర్ రావు క్రాంతి బాబు, బాణాల, తిరుపతి, అనవేద లక్ష్మీరాజం బాణాల కుమార్ ప్రశాంత్ గౌడ్, పిసి శ్రీనివాస్, సతీష్, పాశం ఓదెలు యాదవ్, మణికంఠ, తోపాటు దండే సదయ్య గుల్లం సతీష్ గుల్లం హరీష్లు పాల్గొన్నారు.

# హెల్పింగ్ హాండ్స్ వారి సేవలు అమోఘం.



### కమాన్ పూర్ ఎస్సై ప్రసాద్.

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన హెల్పింగ్ హాండ్స్ వారి సేవలు అమోఘం అని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన గుర్రాల అర్జున్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతని కుటుంబ సభ్యులకు హెల్పింగ్ హాండ్స్ వారు 73,000/- డెబ్బై మూడు వేల రూపాయలను ఆయన తల్లిదండ్రులు గుర్రాల రవి - స్వరూప లకు ఎస్సై కొట్టే ప్రసాద్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ వారు ఆపద వచ్చిన వారిని ఆదుకునే ధర్మంలో భాగంగా ఇప్పటివరకు ఎందరికో సహాయ సహకారాలు అందించడం జరిగిందని పేర్కొన్నారు. యువత ముందుకు వచ్చి మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. హెల్పింగ్ హాండ్స్ వారిని ఎస్సై కొట్టే ప్రసాద్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి అభినందించారు. హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు నారగోని సతీష్ మాట్లాడుతూ సాయం అందించిన ప్రతీ హెల్పింగ్ హ్యాండ్ కి కృతజ్ఞతలు తెలియజేసారు, ఇక ముందు సాయం అందించదలచినవారు ఫోన్పే నంబర్ 96669 05249 గుర్రాల స్వరూప కి పంపించగలరని చెప్పారు.

ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ %బా×% కొట్టే ప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి, మహమ్మద్ జబ్బార్ ఖాన్, బండ సాయి శంకర్,హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్, మెడగోని విజయ్, ఇనగంటి రోహిత్ రావు, సయ్యద్ జాకీర్, గీసగోని శ్రీనివాస్, నడిపెల్లి సూరజ్ రావు, మల్యాల రమేష్, దయ్యాల రాజు, కల్వల వరప్రసాద్, దొనికేనా విజయ్, బుర్ర రాజు,ఇనగంటి నరేందర్, ఎల్లబోయిన మల్లిఖార్జున్, అనవేణ దేవేందర్, చొప్పరి తిరుపతి, రవి పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ క్షేత్రాల పరిశీలన

**అగ్నిధారన్యూస్ కమన్పూర్ :** శుక్రవారం కమాన్పూర్ మండలంలోని పెంచికలపేట్ గ్రామంలో ఉద్యాన శాఖ అధికారి జ్యోతి రైతులు అనవేన పోచాలు, లింగాల పర్వతాలు, ఆయిల్ పామ్ క్షేత్ర పరిశీలన చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఆయిల్ పామ్ రైతులకు సలహాలు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. మొక్కలు నాటిన తర్వాత 15-18 నెలలకి ఆయిల్ పామ్ మొక్కలు పుష్పించడం జరుగుతుంది అన్నారు. మొక్క మొదలు భాగంలో ఆడ , మగ పుష్పాలు వచ్చిన వెంటనే తగిన పరికరాలను ఉపయోగించి తొలగించాలి అన్నారు. ఈ విధంగా పుష్పాలను తొలగించడాన్ని అబ్లేషన్ పద్ధతి అంటారు. శుక్రవారం రోజు కమాన్పూర్ మండలం పెంచికలపేట్ గ్రామంలోని రైతు క్షేత్రంలో డెమో ద్వారా పలు విషయాలను వివరించారుఆయిల్ పామ్ ఒక ఎకరాకి 57 మొక్కల చొప్పున ఒక్కో మొక్కకి 20 రూపాయల చొప్పున 1140 రూపాయలు డిడి చెల్లించాల్సి ఉంటుంది అన్నారు. వరి కోతల అనంతరం యాసంగిలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటుకోవాలని కోరడం జరిగింది.మొక్కలు పెట్టిన తర్వాత మొక్కలకు దగ్గరగా దున్నరాదు, ఆకులను కోయరాదు తగిన మోతాదులో ఎరువులను ప్రతి మూడు నెలలకు ఒకసారి వేయాల్సి ఉంటుంది, మొక్క చుట్టూ ఎల్లప్పుడూ తేమగా ఉండేలా చూసుకోవాలి. అంతర్ పంట లో భాగంగా మొక్క మధ్యలో ఉన్న ఖాళీ ప్రదేశంలో మిర్చి, పత్తి ,వేరుశనగ, పసుపు కూరగాయలు వంటి అంతర్ పంటలు వేసి అధిక ఆదాయం పొందవచ్చు.మొక్కలకు బిందు సేద్య పరికరాల ద్వారా నీరు అందించాలి, %ాజ, ాు% రైతులకు 100% , %దీజ% రైతులకు 90% %ాజ% 80% డ్రిప్ పరికరాలు రాయితీపై అందజేయడం జరుగుతుంది.తోటల యాజమాన్య ఖర్చులకోసం ప్రతి సంవత్సరం ఒక ఎకరాకి 4200 చొప్పున నాలుగు సంవత్సరాల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది.ప్రస్తుత టన్ను ధర 20000 వరకు ఉంది.ఒకసారిగా మొక్కలు నాటితే 30 సంవత్సరాల వరకి ఆదాయం పొందవచ్చు.ఈ కార్యక్రమంలో ప్రీతం , రాజు, అనవేన మల్లేష్ పాల్గొనడం జరిగింది.



# ఏఎల్పి గనిపై ఏఐటీయూసీ గేట్ మీటింగ్.

**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం ఆర్జీ త్రీ 50 వ స్ట్రక్చర్ సమావేశాలలో కుదిరిన హామీల అంగీకారం గురించి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆర్జీ త్రీ ఏరియా ఏఎల్పి మైన్ వద్ద ఏఎల్పి పిట్ సెక్రెటరీ ఇప్ప.గంగాధర్ అధ్యక్షన జరిగిన గేట్ మీటింగ్ లో ఇటీవల జరిగిన 50వ స్ట్రక్చర్ సమావేశంలో ఎన్నికలలో ఇచ్చిన పలు హామీలు, పలు అంశాలపై యాజమాన్యంతో ఒప్పందం కుదిరిందని ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీలు కామ్రేడ్ ముస్కె. సమ్మయ్య మరియు వై.వి రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మైనింగ్ స్టాఫ్,ట్రేడ్స్ మెన్స్,ఈ.పి ఆపరేటర్లు మెడికల్ అండ్ ఫిట్ అయితే సూటబుల్ జాబ్ ఇవ్వడానికి యాజమాన్యం అంగీకారం తెలిపిందని,కాకపోతే ట్రేడ్స్ మెన్స్ ఈ.పి ఆపరేటర్లకు విషయమై ఈ నెలలో జరిగే సీ అండ్ ఎండి చైర్మన్ స్థాయి స్ట్రక్చర్ సమావేశాలలో చర్చిస్తామని యాజమాన్యం తెలిపిందని అలాగే డిస్మిస్ అయిన జే.ఎమ్.ఈ.టి లను తిరిగి తీసుకొననున్నట్లు తెలిపారు.అలాగే మిగతా డిస్మిస్ అయిన కార్మికుల విషయంలో కూడా ఒక కమిటీ వేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అలాగే ఈ.పి ఆపరేటర్లకు డి నుండి సి మరియు సి నుండి బి గ్రేడ్లను ఖాళీలతో సంబంధం లేకుండా టైం బాండ్ ప్రకారం ఇవ్వడానికి చైర్మన్ స్థాయిలో జరిగే సమావేశంలో నిర్ణయిస్తామని చెప్పారు. ప్రస్తుతం ప్రైవేటు వారితో నిర్వహిస్తున్నటువంటి క్యాంటీన్లను కంపెనీ ఆధ్వర్యంలో నడుపుతూ క్వాలిటీ,క్వాంటిటీలను పెంచడం తో పాటు కాంట్రాక్ట్ కార్మికులకు కూడా క్యాంటీన్లలో సదుపాయం కల్పించేందుకు యాజమాన్యం ఒప్పుకున్నదని తెలియజేశారు.క్యాడర్ స్కీములను మూడు నెలలలో పరిష్కరిస్తూ డిసెంబర్ నెలలో నుండి మార్చి వరకు ప్రొడక్షన్లో భాగంగా ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలని ఏఐటీయూసీ గా డిమాండ్ చేయగా యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు.ఈ సమావేశం లో జి.ఎం కమిటీ. మెంబర్ లు.విజయ రాఘవ,భాస్కర్ రాజు,ఆర్జీ త్రీ జాయింట్ సెక్రెటరీ రవికుమార్,బ్రాంచ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ లు కిరణ్,బి.రాజేష్ లు రెసిడెన్షియల్ సభ్యుడు రమేష్. ఏ ఎల్ పి మైన్ అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ లు కేత శ్రీనివాస్,ప్రభాకర్ రెడ్డిలు మైనింగ్ స్టాఫ్ ఇన్చార్జి లు నరసింగరావు,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు,భూపాల్ రెడ్డి, లక్ష్మీనారాయణ,సేఫ్టీ కమిటీ సభ్యులు . సతీశ్,హమీద్,నాగేందర్,అలి,మైన్స్ కమిటీ సభ్యులు సలీం, చంద్ర శేఖర్ షిఫ్ట్ ఇంచార్జీ లు బండారి లింగయ్య,శ్రీనివాసరెడ్డి, కుమార్,మోహన్, బండ.తిరుపతి,అశోక్ రెడ్డి,సురేష్,బోడా.రవి ముఖ్యమైన కార్యకర్తలు అందరు పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ 68వ జయంతి వేడుకలు.



**అగ్నిధార(రామగిరి వ ందలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ 68వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించిన రామగిరి మండల బిజెపి పార్టీ నాయకులు రామగిరి మండలం సెంటనరీ కాలనీ మార్కెట్ చౌరస్తా లో 66వ అంబేద్కర్ వర్ధంతిని బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మొలమూరు శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం 75 సంవత్సరాల అయిన సందర్భంగా గత పది రోజులుగా అనేకమైన కార్యక్రమాలు చేయడం జరిగింది.బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశానికి మార్గదర్శకుడు ఆయన రాజ్యాంగాన్ని అమలు చేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఆయన అన్నారు.మూడవ సారి ప్రధానిగా నరేంద్ర మోడీ గారు అయ్యారంటే అది భారత రాజ్యాంగం పట్ల విశ్వాసం ఉండబట్టే ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మేరుగు శ్రీకాంత్, కుందారపు సంతోష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే.



**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటనరి కాలనీ లోని సింగరేణి కమ్యూనిటీ హాల్ లో డా.శ్రీజ-డా.రఘు గార్ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మరియు రామగిరి మండలం టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తి తో ముందుకు సాగాలి.



**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ గారి స్పూర్తితో ముందుకు సాగాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన బాస్కర్ అన్నారు.డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ వర్థంతి సందర్భంగా సెంటనరీ కాలనీ మార్కెట్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకుల తో కలిసి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పారని,ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన కొనియాడారు.అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం తో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు మేధరబోయిన కుమార్ యాదవ్,దామర శ్రీనివాస్,అసం తిరుపతి, బుర్ర శంకర్,గాజుల ప్రసాద్,దర్మల రాజా సంపత్,మేడగోని రాజన్న, చెలకల జోవహర్, తుమ్మల అశోక్,విఐపి సదానందం,రొడ్డ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి మండల యువజన అధ్యక్షునిగా..శనిగారపు సాగర్



**(అగ్ని ధారా న్యూస్). మందమర్రి మండలం. డిసెంబర్ 6. :** మందమర్రి మండల యువజన అధ్యక్షునిగా.. ఎన్నికైనారు.ఈ సందర్భంగా శనిగారపు సాగర్ కి ,7 వార్డ్ లో.. పార్టీ కార్యకర్తలు శాలువాతో సన్మానం చేయడం జరిగింది. కేక్, స్వీట్లతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో.. 7 వార్డ్, ఇంచార్జ్ ఎం.డి పాష,కమిటీ సభ్యులు సామెల్, బండి రవి, కూకట్ల తిరుపతి, రాజేష్ , విద్యాసాగర్, ఎరుకల సంపత్, కృష్ణ,పాల్గొనడం జరిగింది.

# ఘన నివాళులు ..



**అగ్ని ధార న్యూస్, మేడిపల్లి మండలం, డిసెంబర్ 6:** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో శుక్రవారం రోజున అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకుని దమ్మన్నపేట అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నినాదాలు ఇచ్చారు.అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ ఆనాడు అంబేద్కర్ చేసినటువంటి రాజ్యాంగ రచన ఈనాడు బహుజనులకు వరంగా మారాయని మాట్లాడం జరిగింది. ఈ కార్యక్రమంలో దమ్మన్నపేట అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మునుగురి శేఖర్, ఉపాధ్యక్షుడు తెడ్డు హనుమంతు సంఘ సభ్యులు మునుగూరి గణేష్ , సాయిలు,నరసయ్య, రమేష్ శంకర్ ,చక్రధర్ అంజయ్య కాయితి లోకేష్, మునుగురి నారాయణ, లింగయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తి తో ముందుకు సాగాలి.



**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ గారి స్పూర్తితో ముందుకు సాగాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన బాస్కర్ అన్నారు.డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ వర్థంతి సందర్భంగా సెంటనరీ కాలనీ మార్కెట్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకుల తో కలిసి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పారని,ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన కొనియాడారు.అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం తో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు మేధరబోయిన కుమార్ యాదవ్,దామర శ్రీనివాస్,అసం తిరుపతి, బుర్ర శంకర్,గాజుల ప్రసాద్,దర్మల రాజా సంపత్,మేడగోని రాజన్న, చెలకల జోవహర్, తుమ్మల అశోక్,విఐపి సదానందం,రొడ్డ శ్రీనివాస్,పాల్గొన్నారు.

# ఆర్జి త్రీ ఏపీఏ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం.



**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం ఆర్జీ త్రీ పరిధిలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని రామగుండం ఆర్జీ త్రీ మరియు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం లోని సి.ఇ.ఆర్ క్లబ్ నందు డిసెంబర్ 7న దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహించబడునని పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. దివ్యాంగులకు క్రీడలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయబడునని తెలిపారు.సెంటినరీ కాలనీ,పరిసర ప్రాంతాలలో ఎవరైనా దివ్యాంగులు ఉన్నట్లయితే శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

# పెద్దపల్లి జిల్లా గ్రామీణ ఉపాధి హామీ ఉపాధ్యక్షుడి ఎన్నిక.



**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా ఐఎన్టియుసి గ్రామీణ ఉపాధి హామీ నూతన కమిటీ ఏర్పాటులో భాగంగా రామగిరి మండలానికి చెందిన ముప్పిడి నాగేష్ ని పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యుడిగా ఎంజల సతీష్ ను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లా వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## భారత రాజ్యంగా నిర్మాత,సమ సమానత్వం కొరకు పోరాడిన మహానుభావుడు డా.బి.ఆర్.అంబేద్కర్

**జగిత్యాల :** డా.బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యంగా నిర్మాత, సమ సమానత్వం కొరకు పోరాడిన మహానుభావుడని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు.శుక్రవారం భారతరత్న బాబాసాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యంగా నిర్మాత, సమ సమానత్వం కొరకు పోరాడిన మహానుభావుడని, అయన ఆలోచన భావనలు, సిద్ధాంతాలు అందరు కలిసి ముందుకు తీసుకెల్లాల్సిన బాధ్యత మనందరిమీద ఉన్నదని తెలియజేసినారు.

శనివారం 7 డిసెంబర్ 2024
అగ్నిధార

# ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసు ముందు అంగన్వాడీలధర్నా



**అగ్నిదారన్యూస్ గోదావరిఖని:** గురువారం రోజున స్థానిక విట్టల్ నగర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీస్ ముందు రామగుండం ప్రాజెక్టు నుండి అల్లూరు సెక్టార్ విట్టల్ నగర్ 4 (2) కోడ్ నెంబర్ 113 అంగన్వాడీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న టీచర్ ఎస్ భాగ్యలక్ష్మి కుటుంబం నిమిత్తం కోసం ట్రాన్స్ఫర్ అయి వెళ్లడం జరిగింది. ఆ యొక్క అంగన్వాడి కేంద్రంలో13 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆయాకు టీచర్ కావలసిన అన్ని అర్హతలు ఉండి కూడా ప్రమోషన్ ఇవ్వకుండా అంగన్వాడి కేంద్రంలో ఉన్నటువంటి ఆయాకు సిర నిర్వాసం కాకపోయినా ఆమెకు పిలిచి టీచర్ గా ప్రమోషన్ చేశారు. ఎం జగదీశ్వరి అనే నేను 13 సంవత్సరాల ఇక్కడ పని చేస్తూ కూడా నన్ను కాకుండా నివాసం లేని సప్లయకు టీచర్ పోస్ట్ ఇచ్చి నాకు అన్యాయం చేశారు. నేను నా సమస్యను సి డి ఈ ఓ రామగుండం కి డిడబ్ల్యుఓ పెద్దపల్లికి 18నవంబర్ 2024 రోజున ప్రజావాణిలో కలెక్టర్ పెద్దపల్లి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. అయినా కూడా నా సమస్యకు పరిష్కారం చెప్పకుండానే పక్క సెంటర్లోని ఆయాకు మరుసటి రోజు 19నవంబర్ 2024 నా ఆర్డర్ కాపీ ఇవ్వడం జరిగింది. ఇంత త్వరగా ఆర్డర్ కాపీ ఇవ్వడాని ఇంత అత్యుత్సాహం గల కారణం ఏమిటి అని అర్థం కావడం లేదు దీనిమీద తగిన సమగ్ర దర్యాప్తు చేసి నాకు తగు న్యాయం చేయాలని నా యొక్క మనవి.

# జ్యోతిబాపూలే జాతీయ పురస్కారానికి విశ్వనాధ్ ఎంపిక...



**అగ్ని ధార న్యూస్ ,(యైటింక్లెయిన్ కాలనీ):** దళిత సాహిత్య అకాడమీ నూఢిల్లీ వారి మహాత్మ జ్యోతిబాపూలే జాతీయ పురస్కారానికి పెద్దపల్లి జిల్లా యైటింక్లెయిన్ కాలనీకి చెందిన సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు , సమత ఫౌండేషన్ సభ్యులు దుర్గం విశ్వనాధ్ ఎంపికయ్యారు. డిసెంబర్ 8న దేశ రాజధాని న్యూఢిల్లీలో భగవాన్ బుద్ధ, డాక్టర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఎస్ పి సుమనాక్షర్, డాక్టర్ జై సుమనాక్షర్ లు హాజరై దేశంలో వివిధ రంగాలలో సేవలందించిన వారికి అవార్డులు ప్రధానం చేయనున్నట్లు దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ మను శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# డాక్టర్ అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డుకు సురేష్ ఎంపిక...



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** దళిత సాహిత్య అకాడమీ నూఢిల్లీ వారి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డుకు రామగుండం కార్పొరేషన్ రెండో డివిజన్ ఇందిరమ్మ కాలనీకి చెందిన సమతా సైనిక దళ్ ఎన్టీపీసీ పట్టణ కమిటీ అధ్యక్షులు , సమత ఫౌండేషన్ సభ్యుడు ముడిమడుగుల సురేష్ ఎంపికయ్యారు. డిసెంబర్ 8న దేశ రాజధాని న్యూఢిల్లీలో భగవాన్ బుద్ధ, డాక్టర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఎస్ పి సుమనాక్షర్, డాక్టర్ జై సుమనాక్షర్ లు హాజరై దేశంలో వివిధ రంగాలలో సేవలందించిన వారికి అవార్డులు ప్రధానం చేయనున్నట్లు దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ మను శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## జక్రాన్ పల్లి విమానాశ్రయ నిర్మాణం, స్థల అనుమతికి తెలంగాణ ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రతిపాదనలు అందలేదు

**లోక్ సభ లో ఎంపీ అర్వింద్ ప్రశ్నకు సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ సమాధానం**

**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుని సైతం కలిసిన ఎంపీ అర్వింద్**

**జగిత్యాల :** తెలంగాణ లోని నిజామాబాద్ జిల్లాలో జక్రాన్ పల్లి వద్ద నిర్మించాలన్న గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ల నిర్మాణానికి స్థల అనుమతి కోరుతూ తెలంగాణ ప్రభుత్వం నుండి కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ తెలిపారు. గురువారం లోక్ సభలో నిజామాబాద్ ఎంపీ అర్వింద్ అడిగిన ప్రశ్నకి ఆయన బదులిచ్చారు. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) విమానాశ్రయాల నిర్మాణానికి ఆరు చోట్ల ప్రీ ఎలిజిబిలిటీ అధ్యయనం నిర్వహించిందని, అందులో భాగంగా వరంగల్,ఆదిలాబాద్ జిల్లాల్లో బ్రౌన్ ఫీల్డ్ ,నిజామాబాద్ జిల్లాలోని జక్రాన్ పల్లి వద్ద గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణానికి సాంకేతికంగా వీలున్నట్టు గుర్తించిందని తెలిపారు. ఈ మూడు చోట్ల ఏర్పాట్లు నిర్మించాలంటే అబ్స్టకిల్ లిమిటేషన్ సర్ఫేసెస్ సర్వే (వోఎల్ ఎస్) నిర్వహించి, కేంద్ర పౌర విమానయాన శాఖ,ఇతర రెగ్యులేటరీ, చట్టబద్ధ సంస్థల నుంచి అనుమతులు తీసుకోమని తెలంగాణ ప్రభుత్వానికి ఏఏఐ సూచించిందని మంత్రి పేర్కొన్నారు.ఈ అంశంపై శుక్రవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును, వారి కార్యాలయంలో ఎంపీ అర్వింద్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యి, అనుమతుల జాప్యం పై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు జక్రాన్ పల్లి విమానాశ్రయ నిర్మాణం, అందుకు స్థల అనుమతి కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని, ఏళ్లుగా ఓఎల్ఎస్ సర్వే పెండింగ్లో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మీడియా ప్రకటన విడుదల చేస్తూ

# ప్రభుత్వం దళితులకు నష్టం చేస్తే సీఎంను కమిషన్ ముందు నిలబెడతా





### భారత రాజ్యాంగ పుస్తకావిష్కరణ చేసిన ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని :** తెలంగాణ రాష్ట్రంలో దళితుల పట్ల వివక్ష చూపకుండా వారిని ఆర్థికవేత్తలుగా పారిశ్రామికవేత్తలుగా ఎదిగించాలని అందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరించాలని నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ప్రభుత్వానికి సూచన చేశారు, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలోని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ లతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు సబ్సిడీలు మంజూరు చేసే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అవసరమైతే కమిషన్ ముందు రాష్ట్ర ముఖ్యమంత్రిని నిలుచోపెడతా అని అన్నారు, 48 నెలలుగా రుణాలకు సంబంధించిన సబ్సిడీలు పడక లబ్ధిదారుల సిబిల్ నష్టపోతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాల్లో అన్ని జిల్లాలలో దళితుల ఆర్థిక అసమానతల గురించి, నివేదికలు తయారు చేస్తున్నామని, దళితులకు ఏ కష్టమొచ్చిన సహించేది లేదన్నారు, వారి ఆర్థిక పురోగతి కోసం అనేక ప్రణాళికలు సిద్ధం చేశామని ప్రభుత్వపరంగా వాటిని దళిత వర్గాలకు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు, ప్రభుత్వాలు దళిత వర్గాలకు సబ్సిడీలు మంజూరు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సాధించేది లేదన్నారు తక్షణమే వారి ఆర్థిక పురోగతి కోసం వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం దళిత వర్గాలకు అండగా ఉండాలన్నారు, ప్రధానమంత్రి మోడీ దళ వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు అన్నారు

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ మాట్లాడుతూ... దళిత వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందన్నారు, బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు,

**రామగుండంమాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ...**

అట్టడుగు వర్గాల అభివృద్ధి ధ్యేయంగా బాబాసాహెబ్ అంబేద్కర్ నిరంతరం శ్రమించారని, బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా వెల్లడించారు, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆదర్శంగా తీసుకునే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమ నేత కేసిఆర్ పోరాటం చేశారన్నారు బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన ఆర్టికల్ ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు, అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ కూడా దేశంలోనే ఏ ప్రభుత్వము సాహసించని విధంగా హైదరాబాదు నడిబొడ్డున 125 ఫీట్ల విగ్రహం ఏర్పాటుతోపాటు సచివాలయానికి కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం పేరు పెట్టడం గొప్ప విషయం అన్నారు వారి ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇరుగురాల కిష్టయ్య, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాతరి రాయమల్లు, వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి, కందుల సంధ్యారాణి, పోచం, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రామగుండం ఆర్జీవన్ ఏరియా ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ మాజీ జెడ్పిటిసి ఆముల నారాయణ,, బిఎంఎస్ కేంద్ర కమిటీ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారం శ్రీనివాస్ కొప్పుల శంకర్ గట్ల రమేష్, మాలెం మధు, ఏఐటీయూసీ నాయకులు రాజయ్య, కరీం, శనిగారపు చంద్రశేఖర్, మద్దెల దినేష్, ఎంఏ గౌస్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయలు ఏడుకొండలు కంది చంద్రయ్య, న రెడ్డి స్వరాజ్యం,కార్పొరేటర్లు ముస్తఫా కుమ్మరి శ్రీనివాస్ , గాదం విజయనంద్, కృష్ణవేణి, రజిత, మాదిగ లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జూపాక వెంకటేశ్వర్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్లు, గద్దల శశిభూషణ్, ఆకునూరి బాల అంకుష్, పోగుల రంగయ్య, ఎండి నవాబ్, తదితరులు పాల్గొన్నారు

# చీకటి బ్రతుకుల్లో వెలుగులు నింపిన సూర్యుడు - అంబేద్కర్



**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** మనందరి చీకటి బ్రతుకుల్లో వెలుగులు నింపిన సూర్యుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. శుక్రవారం డాక్టర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని నిర్వహించిన వేరువేరు కార్యక్రమంలో ఆయన హాజరై అంబేద్కర్ విగ్రహానికి, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు, జోహార్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఎన్నో కష్టాలు, అవమానాలను, అంటరానితనాలను ఎదుర్కొని ఉన్నత చదువులు చదివారని తెలిపారు. తనలాంటి అవమానం తన జాతి బిడ్డలకు జరగకూడదని తన జీవితం మొత్తం అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. సమాజంలో అట్టడుగున ఉన్న అణగారిన వర్గాల కోసం రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించి వారి అభ్యున్నతికి బాటలు వేశారని అన్నారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని, అంటరానితనంపై, అగ్రకుల దురహంకారంపై గొంతెత్తిన స్వరమని. బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన సమాజ సేవకుడని కొనియాడారు. ప్రపంచ దేశాల్లో భారత ఖ్యాతిని మరింత పెంచిన దిట్ట భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం అనేక మంది పేద ప్రజలను సుస్థిరత వైపుగా నడిపిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ ఆ మహానుభావున్ని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగు జాడలలో నడవాలని కోరారు. ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన యువజన సంఘం నాయకులు, సమతా ఫౌండేషన్ సభ్యులు దుర్గం ప్రమీల, దుర్గం వెంకట నరసయ్య, సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యులు చీమల ఆనంద్, దుర్గం లింగయ్య, మాధర వేణి మధు, జిమ్మిడి అశోక్, గోనే రమేష్, నాయుడు ప్రకాష్, దేవా, ముస్తఫా, మనోహర్ ఇందిరమ్మ కాలనీ పెద్దలు కమురుద్దీన్, నాగేశ్వరరావు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు నిక్షయ్ శిబిరం ప్రారంభం



**జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, డిసెంబర్ -06:** డిసెంబర్ 7న గర్రెపల్లి పి.హెచ్.సి లో నిక్షయ్ శిబిరం ప్రారంభిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిక్షయ్ శిబిరం కార్యక్రమం 100 రోజుల పాటు జరుగుతుందని, టీబి పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించి, హాని కలిగే అవకాశం గల ప్రజలకు పరీక్షలు నిర్వహించి క్షయ వ్యాధి కేసులను నిర్ధారిస్తామని, పోషకాహారం సహాయంతో వివిధ రకాల సేవలు అమలు చేస్తూ క్షయ వ్యాది గ్రస్తుల మరణాలను తగ్గించడం, క్షయ వ్యాది గ్రస్తుల కుటుంబీకులకు, హెచ్.ఐ.వి కలవారికి, హాని కలిగే సమూహం లోని ప్రజలకు ముందస్తు టి.బి. చికిత్స అందించి క్షయ వ్యాదిని నివారించేందుకు నిక్షయ్ శిబిరం కార్యక్రమం దృష్టి సారిస్తుందని అన్నారు.టి.బి. వ్యాధికి కేవలం దగ్గు ఒక్కటే లక్షణం కాదని ,తెమడతో కూడిన దగ్గు, తెమడలో రక్తం పడడం, చాతీలో నొప్పి, జ్వరం ,బరువు తగ్గడం, ఏదైనా శరీర బాగంలో గుల్లలు (వాపు రావడం) ,రాత్రిపూట చెమటలు, అలసట / నీరసం, గతంలో ఏదైనా ఆరోగ్య సమస్యలు, శారీరక ఆరోగ్యంలో ఆకస్మిక మార్పు వంటి పలు లక్షణాలు ఉంటాయని తెలిపారు.ఇదివరకు టి.బి. సోకి తగ్గిన వారు,క్షయ వ్యాది సోకిన వారి కుటుంబ సభ్యులు , పోషకాహార లోపం గలవారు ,మధు మేహం గల వారు ,హెచ్.ఐ.వి సోకిన వారు, 60 సంవత్సరాల పైబడిన వయస్సు గలవారు క్షయ వ్యాధి సోకేందుకు హై రిస్క్ గ్రూపులుగా గుర్తిస్తామని తెలిపారు. నిక్షయ శిబిరంలో హై రిస్క్ సమూహాలను 100 శాతం ఎక్స్-రే, నాట్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు.జిల్లాలో హెచ్. ఐ.వి., అసాంక్రామిక వ్యాదులు, పొగాకు అలవాటు మాను వారు, క్యాన్సర్ మధు మేహం, లాంటి వారికి పరీక్షించే ప్రత్యేకమైన అవుట్ పెషెంట్ లకు వంద శాతం టి.బి. పరీక్షలు నిర్వహిస్తామని, గ్రామాల వారిగా తిరుగుతూ టి.బి. లక్షణాలు గల వారికి తెమడ పరీక్షలు నిర్వహిస్తామని, అవసరమైన వారికి ఎక్స్-రే ద్వారా టి.బి. వ్యాదిని నిర్దారించి మందులు పంపిణీ చేస్తామని, ప్రతి సామాజిక ఆరోగ్యకేంద్రాలలో, ఏరియా ఆసుపత్రి, జిల్లా ఆసుపత్రిలలో , మెడికల్ కళాశాలలో ఒ.పి.లో 10 శాతం టి.బి. పరీక్షలు నిర్వహించబడును , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఒ.పి.డి. లో 5 శాతం టి.బి. పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమములో టి.బి. చాంపియన్స్, స్వచ్ఛంద సంస్థలు నిక్షయ్ మిత్రలు పాల్గోనడం జరుగుతుందని,ఈ కార్యక్రమములో వివిధ శాఖల అధికారులు, ప్రజలు బాగసౌమ్యులై టి.బి. రహిత జిల్లాను చేయుటకు సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆ ప్రకటనలో కోరారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com